

పేర్ని నాని కేసులో విచారణ ముమ్మరం



- పోలీస్ విచారణకు పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ హాజరు
- ఇప్పటికే పోలీసుల అదుపులో గోడౌన్ మేనేజర్ మానస్‌తేజ
- టోల్ గేట్ల రికార్డుల ఆధారంగా దర్యాప్తు వేగవంతం



మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్‌ల నుంచి 387 టన్నుల పీడీఎస్ బియ్యం మాయం కేసులో పోలీసులు విచారణను ముమ్మరం చేశారు. జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న కోటిరెడ్డిని పిలిచి విచారిస్తున్నారు. ఇప్పటికే పేర్ని గోడౌన్‌ల మేనేజర్ మానస్‌తేజను అదుపులోకి తీసుకుని మరిన్ని వివరాలు రాబడుతున్నారు. టోల్‌గేట్ల వద్ద నమోదైన లారీల వివరాల ఆధారంగా దర్యాప్తును మరింత వేగవంతం చేశారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: మాజీ మంత్రి పేర్ని నాని భార్య పేర్ని జయసుధ పేరుతో పొట్లపాలెంలో ఉన్న బఫర్ గోడౌన్‌ను ప్రతి నెలా పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీ చేసి బియ్యం స్టాక్ మొత్తం ఉందా, నాణ్యత చెడిపోకుండా తీసుకుంటున్న చర్యలపై పౌరసరఫరాలశాఖ టెక్నికల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలి. ఇందుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదికలను పంపుతూ ఉండాలి. జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్‌గా కోటిరెడ్డి రెండేళ్లుగా పనిచేస్తున్నారు. పొట్లపాలెంలోని బఫర్ గోడౌన్‌లో తనిఖీలు సక్రమంగా చేశారా లేదా అనే అంశంపైనా పోలీసులు విచారణ చేస్తున్నారు. తనిఖీ చేసిన సమయంలో రికార్డులలో నమోదు చేసిన లెక్కల వివరాలను పరిశీలిస్తున్నారు. బియ్యం మాయమైన ఘటన వెలుగులోకి రావడంతో కోటిరెడ్డి ఈ నెల 10వ తేదీన మచిలీపట్నం తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరాలశాఖ అధికారులు గోడౌన్‌లను తనిఖీ చేసి, అందులో ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గోడౌన్‌లలోని రికార్డులు, గోడౌన్ ఆవరణలో ఉన్న వెయింగ్ మిషన్ రికార్డులను స్వాధీనం చేసుకుని, పూర్తిస్థాయి వివరాలు రాబట్టేపనిలో ఉన్నారు. ఈ క్రమంలో గతంలో పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్లుగా పనిచేసిన అధికారుల నుంచి కూడా పోలీసులు వివరాలు సేకరించారు. బియ్యం మాయం కేసులో ఏ-2గా ఉన్న గోడౌన్‌ల మేనేజర్ మానస్‌తేజను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

గోడౌన్‌ల మేనేజర్ నోరు విప్పితేనే..

ఇప్పటికే ప్రత్యేక పోలీస్ బృందాలు పేర్ని నాని గోడౌన్ నుంచి బియ్యం లోడ్ చేసిన లారీలు ఎక్కడి వరకు ప్రయాణించాయనే అంశంపై టోల్ గేట్ల వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఈ విచారణకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. గోడౌన్ మేనేజర్ మానస్‌తేజ వాస్తవాలు వెల్లడిస్తేనే ఈ కేసులో అసలు నిందితులు ఎవరు, తెరవెనుక ఉన్న పెద్ద మనుషులు, బియ్యం విక్రయాల్లో ఉన్న వ్యాపారులు, బియ్యం మిగతా 6లో..

ఉమ్మడి కృష్ణాలో సంచలనాలకు వేదికగా 2024



- ఎన్నికల విజయనామ సంవత్సరంగా పేరు
- రెండు జిల్లాల్లోనూ టీడీపీ కూటమి క్లీన్‌స్వీప్
- వైసీపీని చాపచుట్టేసిన కృష్ణావాసులు
- కొత్త ప్రభుత్వంలో కొత్త అధికారుల రాక
- కొల్లు రవీంద్రకు దక్కిన మంత్రి పదవి
- బెజవాడను నిండా ముంచేసిన బుడమేరు
- పెను విషాదం మిగిల్చిన వరదలు
- ఏడాది ప్రారంభంలో జిల్లాలో ప్రధాని పర్యటన
- కలకలం రేపిన ముంబై నటి జెత్వానీ కేసు
- అంతర్జాతీయ డ్రోన్ సమ్మిట్‌కు విజయవాడ వేదిక
- ఇంద్రకీలాద్రి-శ్రీగిరికి సీప్లేన్ సేవలకు అంకురార్పణ
- వైభవంగా ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు
- ఒక్కొక్కటిగా మొదలవుతున్న అభివృద్ధి పనులు
- బయటపడుతున్న వైసీపీ అవినీతి, అరాచకాలు
- అమరావతి 2.0కు కొత్త ఏడాదిలో శ్రీకారం

కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం



ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరూ..? 2024 మొదట్లో అందరి మదిలో మెదిలిన ప్రశ్న ఇది. 12 నెలలు గిర్రున తిరిగిన తర్వాత కానీ తెలియలేదు ఆ ప్రశ్నకు సమాధానం. ఎన్నో సంఘటనలు.. కొన్ని ఉత్సాహం కలిగించేవే, మరికొన్ని ఊహకందనివే. అయినా కళ్లు మూసి తెరిచేలోపు అన్నీ చకచకా జరిగిపోయాయి. ఐదేళ్ల ప్రజా వ్యతిరేక పాలన నుంచి బయటపడి టీడీపీ కూటమి విజయం సాధించి, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడటం ఉత్సాహం కలిగించినదే అయినా.. ఎన్నడూ లేనంతగా బుడమేరు విరుచుకుపడి విజయవాడ నగరాన్ని ముంచేయడం ఊహకందని సంఘటన. స్వరాజ్యమైదానంలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ 2024లోనే జరగ్గా, కూటమి ప్రభుత్వం వచ్చాక మొట్టమొదటి అంతర్జాతీయ డ్రోన్ సమ్మిట్‌కు విజయవాడ వేదిక కావడం శుభపరిణామాలే. ఇక ఇంద్రకీలాద్రి నుంచి శ్రీశైలానికి సీ ప్లేన్ సేవలకు సీఎం చంద్రబాబు ట్రయల్ రన్ నిర్వహించగా, ఐదేళ్ల పాటు వెనుకపడిన అభివృద్ధి పనులకు అడుగులు ముందుకు పడి కొత్త ఆశలు రేపాయి. ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమి త్ షా.. వంటి ప్రముఖుల పర్యటనలకు ఈ ఏడాది వేదికైంది. ఐదేళ్లలో వైసీపీ అరాచకాలు ఒక్కొక్కటిగా బయట పడుతూ ప్రస్తుతం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుండగా, కొత్త ఏడాది అమరావతి 2.0కు శ్రీకారం చుడుతూ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకోవడంతో పండుగ వాతావరణం ఏర్పడింది. ఏదిఏమైనా గత అనుభవాలను ఆవాహనం చేసుకుంటూ ముందుకు సాగుతూనే.. ఈ కొత్త ఏడాదిలో కొత్త ప్రభుత్వం ఆధ్వర్యంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిద్దాం. 8లో




విజయవాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మోదీ, చిత్రంలో చంద్రబాబు, పవన్(ఫైల్)




కృష్ణానదిలో చక్కర్లు కొడుతున్న సీప్లేన్(ఫైల్)

- ఆయన పేరు దండ భాస్కరరావు. శివ కాంతమ్మ ఆగ్రో ఏజెన్సీస్ అధినేత. తోట్లవల్లూరులో పురుగుల మందు, ఎరువుల వ్యాపారం చేస్తున్నారు. ఈయన తోట్లవల్లూరు నివాసి కాదు. ఈయనకు తోట్లవల్లూరు లంకల్లో ఎలాంటి భూములు లేవు. కాని ఈయన సెప్టెంబరులో కృష్ణానది వరదలకు పంటలను నష్టపోయినట్టు రూ.48,615 పరిహారం ఆయన బ్యాంకు ఖాతాలో జమయింది.
- ఆమె పేరు వనజ. దండ భాస్కరరావుకు కోడలు. ఈమె కూడా తోట్లవల్లూరు నివాసి కాదు. ఈమెకు తోట్లవల్లూరు లంకల్లో ఎటువంటి భూములు లేవు. అయినా ఈమె సెప్టెంబరులో కృష్ణానది వరదలకు పంటలను నష్టపోయినట్టు రూ.47,460 పరిహారం ఈమె బ్యాంకు ఖాతాలో జమయింది.



తోట్లవల్లూరులో శివ కాంతమ్మ ఆగ్రో ఏజెన్సీకి చెందిన భాస్కరరావుకు పసుపు, అరటి పంటలకు వచ్చిన పరిహారం వివరాలు



భాస్కరరావు కోడలు వనజ పేరుతో పసుపు, అరటి పంటలకు వచ్చిన పరిహారం వివరాలు

పంటల నష్ట పరిహారం పక్కదారి!

శివ కాంతమ్మ ఆగ్రో ఏజెన్సీ యజమానికి, ఆయన కోడలికి పరిహారం జమ

- గౌడ సొసైటీ భూముల్లో పసుపు, అరటి పంటలు సాగు చేస్తున్నట్టు సృష్టి
- భూములే లేనివారికి వరదల పరిహారం రూ.96,075 రావడంపై మండల రైతుల ఆగ్రహం
- ఇంకా వందల మంది బోగస్ రైతులు ఉన్నట్టు జిల్లా అధికారులకు ఫిర్యాదు

తోట్లవల్లూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సెప్టెంబరులో సంభవించిన కృష్ణానది వరదలకు వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు భారీగా నష్టపోయారు. ఈ రైతులకు ఎన్యూమరేషన్ చేసి ప్రభుత్వం బాధిత రైతుల ఖాతాల్లో నగదు జమ చేసింది. అయితే వ్యవసాయాధికారి, సిబ్బంది అవినీతికి పాల్పడి అక్రమార్కులకు పంట నష్టపరిహారం వచ్చేలా చేశారని ఆరోపణలు బలంగా వచ్చాయి. తోట్లవల్లూరులో శివ కాంతమ్మ ఆగ్రో ఏజెన్సీ యజమాని డి.భాస్కరరావుకి, ఆయన కోడలు వనజకు అక్రమంగా పంట నష్టపరిహారం జమయిన వివరాల జాబితా సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి లభించింది. సర్వే నంబరు 331/1లోని గౌడ ఫీల్డు లేబర్ సొసైటీ భూముల్లో భాస్కరరావు 0.595 ఎకరాల్లో అరటి సాగు చేసి పంట నష్టపోయినందుకు రూ.20,825, 0.794 ఎకరాల్లో పసుపు సాగు చేసి నష్టపోయినందుకు రూ.27,790, కోడలు వనజకు 331/1లో 0.567 ఎకరాల్లో అరటి సాగు చేసినందుకు రూ 19,845, 0.789 ఎకరాల్లో పసుపు సాగు చేసినందుకు రూ.27,615 వారిరువురి బ్యాంకు ఖాతాల్లో రూ.96,075 జమయ్యాయి. ఈ విషయం రైతులకు తెలిసి అగ్గిమీదగుగ్గిలమవుతున్నారు. ఇతను వ్యాపారం నిమిత్తం తోట్లవల్లూరు రాగా సెంటు భూమి కూడా లేదని, లంకల్లో ఎక్కడా వ్యవసాయం చేయటం లేదని, వారికి పంటనష్టపరిహారం ఎలా జమయిందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

పరిహారం విషయం ఏవోను అడగండి

-శివ కాంతమ్మ ఆగ్రో ఏజెన్సీ యజమాని

పరిహారం విషయమై శివ కాంతమ్మ ఆగ్రో ఏజెన్సీ యజమాని డి.భాస్కరరావును సోమవారం వివరణ అడగ్గా నేను ఎక్కడా పంటలు పండించలేదని స్పష్టం చేశారు. మీకు పంటల నష్టపరిహారం జమయిందని అడగ్గా ఆ విషయాన్ని మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరావును అడగమని చెప్పారు. తాను పురుగుమందుల వ్యాపారి కావడంతో తమ బ్యాంకు ఖాతా, ఆధార్‌నంబర్లు వ్యవసాయాధికారి వద్ద ఉంటాయని ఆయన ఏమి చేశారో అడగాలని భాస్కరరావు సమాధానం ఇచ్చారు.

ప్లీజ్ వార్త రాయొద్దు

-వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు

పరిహారం పక్కదారి పట్టించిన విషయంపై మండల వ్యవసాయాధికారి జి.నాగేశ్వరరావును వివరణ కోరగా వార్త రాయొద్దని రిక్వెస్ట్ చేశారు. పురుగు మందుల వ్యాపారి అంతా మీరే చేశారని ఆరోపిస్తున్నారని తెలపగా, అన్ని విషయాలు తర్వాత చెబుతానని నాగేశ్వరరావు చెప్పటం ఆయన తప్పిదాన్ని ఎత్తిచూపిస్తోంది.

తోట్లవల్లూరుకు చెందిన రైతు లంక అశోక్‌కుమార్ సోమవారం వ్యవసాయాధికారి నాగేశ్వరరావుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తోట్లవల్లూరుకు చెందిన 40 మంది రైతులు రెండు నెలలుగా అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా ఇంత వరకు పంటల పరిహారం అందలేదని తెలిపారు. అర్జీలు పెట్టినందుకు చులకనగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తమ కుటుంబానికి ఇంత వరకు పంట నష్టపరిహారం రాలేదన్నారు. కాగా, మండలంలో పరిహారం విషయంలో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.



కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు పత్రాన్ని చూపుతున్న బాధిత రైతు అశోక్‌కుమార్

విజయవాడ పశ్చిమ బైపాస్ ఇక చకచకా!

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ల్యాంకో ట్రాన్స్‌మిషన్ టవర్ల వివాదం ప్రశాంతంగా ముగియటంతో.. విజయవాడ పశ్చిమ బైపాస్ పనులు పరుగులు పెట్టనున్నాయి. ఇప్పటికే 95 శాతం మేర విజయవాడ పశ్చిమ బైపాస్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 5 శాతం పనులలో నాలుగు చోట్ల వెహికల్ అండర్ పాస్ (వీయూపీ)ల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. గొల్లపూడి దగ్గర లో లెవల్ సమస్య ఉంది. పెండింగ్ ఉన్న వాటిలో ఇప్పటికే రెండు వీయూపీల దగ్గర చకచకా పనులు జరుగుతున్నాయి. దాదాపుగా పూర్తి కావస్తున్నాయి కూడా ! వెదురుపావులూరు దాటిన తర్వాత రెండు చోట్ల ఈ వీయూపీ పనులు పురోగతిలో ఉన్నాయి. నైనవరం దగ్గర కొత్తూరు వెళ్ళే వైపు వీయూపీ దగ్గర గడ్డర్లు ఏర్పాటు చేయటంతో పాటు స్లాబ్ పోర్షన్ మిగిలిపోయింది టవర్ల అలైన్‌మెంట్ కారణంగా రైతుల ఆందోళనలతో ఈ పనులు నిన్నటి వరకు ఆగిపోయాయి. ఈ సమస్య పరిష్కారం కావటంతో ఈ పనులను కూడా చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. గొల్లపూడి దగ్గర లో లెవల్ విద్యుత్ లైన్ల సమస్య కూడా పరిష్కారం కావటంతో దీనికి సంబంధించిన పనులు చేపడుతున్నారు. మార్చి మూడో వారంలో విజయవాడ వెస్ట్ బైపాస్ ను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.



పెనమలూరు ఈవోఆర్డీపై గ్రామస్థుడి దాడి

- పోలీసుల అదుపులో నిందితుడు

6లో

ఆంధ్రజ్యోతి
కార్ అండ్ బైక్ రేస్



డిసెంబర్ నెల కూపన్ నంబర్ - 3

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది డిసెంబర్ నెల మూడవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి మూడు నెలలు అయిన తర్వాత మొత్తం 9 కూపన్లను మూడు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.

నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.



కూపన్లు పంపవలసిన చిరునామా
ఆంధ్రజ్యోతి కార్యాలయం : సర్వేనెం. 70/1-2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా - 521107.
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411604,
డి.జి.యం : 9885821929, బి.యం : 9985411234

దుర్గమ్మకు రూ.2.70 కోట్ల ఆదాయం

- పదిహేను రోజులకు హుండీ కానుకల లెక్కింపు



6లో

గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

- అధికారులకు కలెక్టర్ బాలాజీ ఆదేశం



6లో

కళాశాలల్లో మధ్యాహ్న భోజనానికి ప్రణాళిక

- 3న మంత్రి నారా లోకేశ్‌తో ప్రారంభానికి సన్నాహాలు : జేసీ గీతాంజలి శర్మ

సంక్రాంతికి.. సై!

పందేలకు కాలుదువ్వుతున్న పుంజులు



మరో రెండు వారాల్లో సంక్రాంతి రానున్న నేపథ్యంలో జిల్లాలోని పల్లెల్లో పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. తెలుగు వారు చేసుకునే అతి పెద్ద పండుగల్లో ఒకటి సంక్రాంతి. పండుగ జరుపుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి కుటుంబసభ్యులు, బంధువులు వారి వారి స్వగ్రామాలకు చేరుకుంటారు. సంక్రాంతికి పిండి వంటలతో పాటు అనాదిగా వస్తున్న కోడి పందేలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. పోటీలకు సై అంటూ పందెం కోళ్లు కాలుదువ్వుతున్నాయి.

రానున్న సంక్రాంతి సంబరాల్లో బరిలోకి దిగి సమరానికి సై అంటూ సిద్ధం అవుతున్న పందెపు కోళ్లు.. కాకి డేగ, కాకి నెమలి, కోడి డేగా, నెమలి పింగళ, కోడి కాకి, సీతువా, అబ్రాస్, రసంగి, పచ్చకాకి మొదలగు రంగుల జాతుల కోళ్లు తగ్గేదే లేదంటూ సమరానికి కాలు దువ్వుతున్నాయి.

డిమాండ్‌ను బట్టి పుంజు ధర

కోడి పుంజు ధర డిమాండ్‌ను బట్టి ఉంటుంది. రూ.10 వేలు నుంచి కోడి రంగు జాతిని బట్టి లక్షల్లో ఉంటుంది. మేలు రకం జాతి పుంజు పెట్టతో గుడ్లను పొందిగిస్తారు. అప్పటి నుంచి 18నెలల పాటు పెంపకందార్లు పుంజును పెంచుతారు. 18 నెలల వచ్చిన పుంజులు సమరానికి సిద్ధం అయినట్లే. పెంపకం సమయంలో కోళ్లకు నెలకు ఒకసారి డీ వార్మింగ్, ఆరునెలలకు ఒకసారి వ్యాక్సిన్, బలానికి మందు బిళ్లలు వేస్తారు. రాగులు, సజ్జలతో పాటు బెల్లం, బాదం వంటి డ్రై ఫ్రూట్స్‌ను పెడతారు. ఉడికించిన మటన్ కైమా, కోడిగుడ్లు తినిపించి బలిష్టంగా తయారు చేస్తారు. చలాకీగా ఉండేందుకు ఈత కొట్టిస్తారు. వేడి నీళ్ల పోతలు, వేడి శాఖలు నడపడం, ఇతర కోళ్లతో పొట్లాడటం వంటివి నిర్వహిస్తారు. వాటిలో పోరాట పటిమ ఉన్న వాటిని గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో సమరానికి సిద్ధం చేస్తారు. ఈ పందేలకు విశాలమైన తోటలు కావాల్సి ఉంటుంది. తోటల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తారు. ముసుగు పందేలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. కోళ్లను బరిలోకి దింపే ముందు వాటి ముసుగు తొలగించి పందేలు నిర్వహిస్తారు. దొంగలు, వైరస్ లాంటి వాటి నుంచి కోడి పుంజులను కాపాడుకోవడం కష్టమని పెంపకం దారులు చెబుతున్నారు. ఒక్కొక్క కోడిని తయారు చేసేందుకు రూ.20 వేలు నుంచి 30 వేలు వరకు ఖర్చు అవుతుందని, అంతా బాగుంటే డబ్బులు వస్తాయని లేకుంటే నష్టం వస్తుందని పేర్కొన్నారు.


కాకి డేగ


సీతువా


అబ్రాసు


కోడి నెమలి


రసంగి


కోడి రసంగి


కోడి కాకి

కుక్కుట శాస్త్రంపై అవగాహన ముఖ్యం

కోడిపందేల నిర్వాహకులకు కుక్కుట శాస్త్రంపై పూర్తి నమ్మకం ఉంటుంది. ఆ శాస్త్రానికి అనుగుణంగా సమయాన్ని బట్టి ఆయా రంగు జాతుల కోళ్లను బరిలోకి దింపుతారు. చీకటీ, వెన్నెలకు అనుగుణంగా రంగు జాతులను ఎంపిక చేసి పోటీలు నిర్వహిస్తారు.

(ఆంధ్రజ్యోతి-విస్సన్నపేట)


దుర్గగుడి హుండీల ఆదాయం లెక్కింపు పర్యవేక్షిస్తున్న ఈవో

దుర్గమ్మకు రూ.2.70 కోట్ల ఆదాయం

» 15 రోజులకు హుండీ కానుకల లెక్కింపు

వన్‌టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ ఆలయంలో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలు గడచిన 15 రోజులకుగాను సోమవారం మహామండపంలో ఈవో కేఎస్ రామారావు పర్యవేక్షణలో లెక్కించారు. రూ.2,70,66,162లు నగదు, 210 గ్రాముల బంగారం, 11 కిలోల 240 గ్రాముల వెండి కానుకల రూపంలో సమకూరాయి. యూఎస్ఏ డాలర్లు 536, ఆస్ట్రేలియా డాలర్లు 10, కువైట్ దీనార్లు అరభాగం, ఉగాండా షిల్లింగ్స్ 1000, యూరోలు 10, ఇంగ్లాండ్ పౌండ్లు 5, ఖతార్ రియాల్ ఒకటి, యుఏఈ దీర్హామ్స్ 5, స్కాట్‌ల్యాండ్ పౌండ్లు 20, కెనడా డాలర్లు 50, సింగపూర్ డాలర్లు 15 వచ్చాయి. హుండీల లెక్కింపు మంగళవారం కూడా కొనసాగుతుంది. అప్పటికీ మిగిలి ఉంటే జనవరి 2న లెక్కించనున్నారు. కానుకల లెక్కింపు కార్యక్రమంలో ఈవో రామారావు, డిప్యూటీ ఈవో రత్నరాజు, అధికారులు, ఏఈఓలు, ఆలయ సిబ్బంది, పోలీసులు, అమ్మవారి సేవాదారులు తదితరులు పాల్గొన్నారు.


హైకోర్టు న్యాయమూర్తి విజయ్‌కు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఈవో రామారావు

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ దర్శించుకున్నారు. ఆయనకు ఈవో కేఎస్ రామారావు ఆలయ మర్యాదలు కల్పించగా.. దుర్గమ్మ దర్శనానంతరం లడ్డూ ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం, వేదపండితులు ఆశీస్సులు అందజేశారు.

పెండింగ్ నిధులు తెచ్చేందుకు కృషి

» హోంమంత్రిని కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్

వన్‌టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం హోంమంత్రి వంగలపూడి అనితతో సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలీసుశాఖకు సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీ-తెలంగాణ విభజన జరిగి పదేళ్లు గడిచినప్పటికీ 118 కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు జరగలేదన్నారు. విపత్తు నిర్వహణకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన రూ.1150 కోట్ల తాత్కాలిక నిధులను కూడా రాబట్టాల్సి ఉందన్నారు. పోలీసు స్టేషన్లు, జైళ్ల ఆధునీకీకరణకు సంబంధించి పెండింగ్ నిధులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని కేశినేని శివనాథ్ తెలిపారు. అనంతరం మంత్రి అనితకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి, వెంకటేశ్వరస్వామి కొండపల్లి బొమ్మను బహూకరించారు. జనవరిలో హోంమంత్రి అనిత నాయకత్వంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసి సమస్యలను వివరిస్తామని తెలిపారు. గ్రేహౌండ్స్ అప్పా వంటి కీలక సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు. హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి ఐజీ విజయకుమార్, ఈగల్ చీఫ్ ఆర్.కె.రవికృష్ణ, ఎస్ఐబి ఎస్పీ గీతాదేవి, జైళ్ల శాఖ అదనపు ఎస్పీ రఘు, ఫైర్ సర్వీసెస్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


హోంమంత్రి అనితకు వెంకటేశ్వరస్వామి చిత్రపటం ఇస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్

నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధి

» సమష్టిగా పనిచేద్దాం.. జిల్లాను అగ్రపథాన నిలుపుదాం

» ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

వన్‌టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కొత్త సంవత్సరంలో నూతన ఒరవడితో నిర్మాణత్మక అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, సమష్టి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీసీ హాల్‌లో సోమవారం కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధికి కొత్త సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కీలక భాగస్వామ్యంతో బుడమేరు వరదల సమయంలో చేసిన కృషి మంచి ఫలితాలు ఇచ్చిందని, సహాయక చర్యలతో పాటు ఆర్థిక సహాయం పంపిణీ వరకు బాధితులకు అండగా నిలవడంలో విజయవంతమయ్యామని పేర్కొన్నారు. ఇదేవిధంగా కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకునేందుకు టీమ్ ఎన్టీఆర్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశంతో రూపొందించిన స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, 15 శాతం సగటు వృద్ధితో పాటు పెద్ద ఎత్తున ఉపాధి సృష్టికి వీలుకల్పించే ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సేవా రంగం వృద్ధిలో భాగంగా జిల్లాను టూరిజం హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామని, కొత్త టూరిజం ప్యాకేజీ రూపకల్పనకు భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. నవ రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయవాడను పరిశుభ్ర, హరిత, సమృద్ధి నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ఎన్జీవోలు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు తదితరుల సూచనలు, ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలతోపాటు అభివృద్ధికి సమప్రాధాన్యమిస్తున్నామని, కొత్త సంవత్సరంలోనూ ఇదే పంథా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనం తప్పక అందుతుందని స్పష్టం చేశారు. డబ్బు ఆదాతో పాటు ప్రతిఒక్కరినీ పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా నడిపించేందుకు పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని కొత్త సంవత్సరంలో మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రతిజిల్లా అధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి ప్రధానమని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధికి ఉపాధి కల్పనను అనుసంధానం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. మీడియా నిర్మాణాత్మక సూచనలు చేస్తూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.


కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న సర్పంచ్ సునీత

గడువులోగా పరిష్కరించాలి

» అధికారులకు కృష్ణా కలెక్టర్ ఆదేశం

పమిడిముక్కల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసమస్యల పరిష్కారానికి 'మీకోసం' కార్యక్రమంలో ప్రజల వినతులు, అర్జీలు స్వీకరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. పమిడిముక్కల మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజలనుంచి వినతులు, అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. పమిడిముక్కల సర్పంచ్ ఎం.సునీత, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు నాదెళ్ల సుబ్రమణ్యం, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు కలెక్టర్‌కు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ కె.నవీన్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. పమిడిముక్కల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనానికి ప్రణాళిక

» 3న మంత్రి నారా లోకేశ్‌తో ప్రారంభానికి సన్నాహాలు : కృష్ణా జేసీ గీతాంజలి శర్మ

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది నుంచి నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నది. దీనిలో భాగంగా సోమవారం మచిలీపట్నం ప్రభుత్వ లేడీయాంప్తిల్ జూనియర్ కళాశాలను జేసీ గీతాంజలి శర్మ సందర్శించారు. మచిలీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అవకాశాలను జేసీ పరిశీలించారు. 2025 జనవరి 3న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హిందూ కళాశాలలో జరిగే యువకెరటాలు కార్యక్రమానికి అతిథిగా హాజరుకానున్నారు. ఆ రోజు మచిలీపట్నం ఎస్వీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నిర్మించిన నూతన భవనం ప్రారంభంతో పాటు ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించేందుకు ఏర్పాట్లను జేసీ పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుందరలక్ష్మి, ఇంటర్ జిల్లా అధికారి సాల్మన్‌రాజులతో చర్చించారు. మచిలీపట్నం లేడీయాంప్తిల్ జూనియర్ కళాశాలలో 560 మంది బాలికలు విద్యనభ్యసిస్తుండగా.. వారిలో 120 మంది కళాశాల పక్కనే ఉన్న హాస్టల్‌లో భోజనం చేస్తున్నారు. మిగిలిన 440 మందికి కావలసిన బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు సమకూర్చేందుకు ఆర్డీవో స్వాతి, తహసీల్దార్ మధుసూధనరావు, ఇంటర్ జిల్లా అధికారి సాల్మన్ రాజు, డీఈవో రామారావు, ఎంఈవో దుర్గాప్రసాద్ లతో చర్చించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనానికి కావలసిన వస్తువులను సమకూర్చాలన్నారు.


లేడీయాంప్తిల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న జేసీ గీతాంజలి శర్మ

స్టోర్ రూమ్ అపరిశుభ్రతపై జేసీ ఆగ్రహం..

లేడీయాంప్తిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును జేసీ పరిశీలించి సంతృప్తి చెందినప్పటికీ స్టోర్‌రూమ్ శుభ్రత లేకుండా ఉండటంపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీ విద్యార్థులకు భోజనం పెట్టే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యాశాఖాధికారులు పాఠశాలను సందర్శించినపుడు మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించాలని ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలో వాచ్‌మెన్ వసతి గృహంలో యువకులు ఉండటంపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికలు చదివే ప్రాంగణంలో యువకులు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. సరైన పర్యవేక్షణ ఉండాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుందరలక్ష్మికి జేసీ ఆదేశించారు.

పెనమలూరు ఈవోఆర్డీపై గ్రామస్థుడి దాడి

» పోలీసుల అదుపులో నిందితుడు

పెనమలూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పెనమలూరు ఎంపీడీవో కార్యాలయంలో ఈఓఆర్డీగా విధులు నిర్వర్తిస్తున్న బి.శ్రీనివాసరావుపై గ్రామస్థుడు ముప్పాళ్ల బదరీనారాయణ సోమవారం కార్యాలయంలోనే దాడికి పాల్పడ్డాడు. పెనమలూరు గ్రామ పంచాయతీ అధికారులు, సెక్రటరీలపై తాను ఇచ్చిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారంటూ బదరీనారాయణ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఈవోఆర్డీని ప్రశ్నించారు. నిబంధనల మేరకు విచారణ జరిపి నివేదికను పైఅధికారులకు తెలియపరుస్తామంటూ ఈఓఆర్డీ సమాధానం చెప్పడంతో సంతృప్తి చెందని బదరీనారాయణ తాను చెప్పిన విధంగా రిపోర్టు తయారు చేయాలని ఒత్తిడి చేసి అసభ్యపదజాలంతో తిడుతూ దాడికి పాల్పడ్డాడని ఈవోఆర్డీ ఆరోపించారు. కార్యాలయ సిబ్బంది వారిస్తున్నా వినకుండా దాడికి చేయడంతో అప్రమత్తమైన సిబ్బంది శ్రీనివాసరావును లోపలికి తీసుకెళ్లారు. ఈవోఆర్డీ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు బదరీ నారాయణను అదుపులోకి తీసుకుని అతడిపై కేసు నమోదు చేశారు.


ఈఓఆర్డీ శ్రీనివాసరావు

బదరీనారాయణపై గతంలోనూ పలు ఆరోపణలు

గతంలో బదరీనారాయణపై పలు ఆరోపణలున్నాయి. 2021 ఖరీఫ్ సమయంలో పంట వేయకుండానే పదిలక్షల క్రాప్ ఇన్సూరెన్స్ క్లెయిం చేసి అధికారులను మోసం చేశాడని నిర్ధారించి సదరు డబ్బు రికవరీకి బదరీనారాయణపై క్రిమినల్ చర్యలకు అధికారులు సిఫార్సు చేశారు. బదరీనారాయణ కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్‌గా విధులు నిర్వర్తించిన సమయంలో రికార్డులు ట్యాంపరింగ్ చేసి అవినీతికి పాల్పడినట్టు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. గతంలో సమాచారహక్కు కమిషనర్ ఇతడిని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నిరోధించేందుకు కార్యాలయం బయట ఒక ఫిర్యాదుల పెట్టెను కూడా ఏర్పాటు చేసినట్టు గ్రామస్థులు పేర్కొన్నారు.

కేంద్రమంత్రిగా అమిత్‌షాకు నైతిక అర్హత లేదు

» నిరసన సభలో వామపక్ష నేతలు

గవర్నర్‌పేట, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కేంద్రమంత్రిగా కొనసాగే నైతిక అర్హత అమిత్‌షాకు లేదని వామపక్ష పార్టీల నేతలు స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా సోమవారం ఎంజీ రోడ్డులోని అంబేడ్కర్ 125 అడుగుల న్యాయ మహాశిల్పం వద్ద నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ, అంబేడ్కర్‌ను కించపర్చడం ద్వారా బీజేపీ నిజస్వరూపం, ఆర్ఎస్ఎస్ ఉద్దేశ్యం ఏమిటో అర్థమౌతోందన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చే రోజే దాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్టు ఆర్ఎస్ఎస్ ప్రకటించిందన్నారు. టీడీపీ, జేడీయూలపై ఆధారపడి అధికారంలో ఉన్న బీజేపీ ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తెలుపుతుంటే ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ముందుకు వస్తుంటే ప్రజలు వేలాదిగా తరలివస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ విషయంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. అమిత్‌షాను మంత్రివర్గం నుంచి తొలగించకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాజ్యాంగ దినోత్సవం జరుగుతున్న రోజున పార్లమెంటులో అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాకు కేంద్రమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చడమే లక్ష్యంగా బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. అంబేడ్కర్‌ను అవమానించినందుకు ప్రజలకు అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్ల తాను ప్రధానమంత్రి కాగలిగానని చెప్పిన నరేంద్ర మోదీ, అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను సమర్థించడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఎం నాయకుడు సీహెచ్ బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, సిపిఐ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.ప్రసాద్, కె.పోలారి, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ నేత డి.హరినాథ్, వామపక్ష నేతలు అక్కినేని వనజ, రాయప్ప, వెంకటసుబ్బయ్య, జె.జానకిరాములు, ఎస్‌కె ఖాదర్‌బాషా, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.



అంబేడ్కర్ స్మృతి వనం వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నేతలు

గంజాయి రవాణా చేస్తున్న మహిళ అరెస్టు

రైల్వే స్టేషన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో తనిఖీల్లో భాగంగా సోమవారం విజయవాడ 9వ నెంబరు ప్లాట్‌ఫారం ఉత్తర భాగంలో గంజాయి బ్యాగ్‌ను కలిగి ఉన్న మహిళను జీఆర్పీ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. సీఐ జె.వి.రమణ, ఆర్‌పిఎఫ్ సీఐ ఫతే ఆలీబేగ్ తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళను గుర్తించి ఆమె బ్యాగ్‌ను తనిఖీ చేయగా నాలుగు కిలోల గంజాయి లభించినట్లు పోలీసులు తెలిపారు. ఒడిసా రాష్ట్రంలోని సనహాళ్ల జిల్లాకు చెందిన ప్రమోద్ నాయక్ (41) ఒడిసాలో తక్కువ ధరకు లభిస్తున్న గంజాయిని చెన్నైకి తరలించి అక్కడ చిన్న చిన్న పొట్లాలుగా చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు తెలిపింది. ఆమె విశాఖపట్నం నుంచి టిక్కెట్ లేకుండా లోకమాన్య తిలక్ టెర్మినల్ రైలులో ప్రయాణించి విజయవాడలో దిగింది. చెన్నై వెళ్లటానికి మరో రైలు కోసం వేచి ఉన్న సమయంలో పోలీసులు ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో డీఎస్పీ రత్నరాజు ఆదేశాల మేరకు రైల్వే స్టేషన్లలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యం

» విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

వన్‌టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గంలోని రూరల్, అర్బన్ ఎస్‌జిహెచ్ మహిళలు, బిఓఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్‌జిహెచ్ మహిళలు తయారు చేసిన వివిధ రకాల వస్తువులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వస్తువులను తయారు చేయటంతో పాటు ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ అంశాల పై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. హోమ్ ఫుడ్స్, పేపర్ బ్యాగ్, బోటిక్స్, ఎంబ్రాయిడరీ క్లస్టర్‌లు ఏర్పాటు చేసేందుకు గ్రూపులుగా ఏర్పడాలని సూచించారు. వీరిని క్లస్టర్స్‌గా ఏర్పాటయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని డిఆర్‌డిఏ పీడీ శ్రీనివాస్‌కు సూచించారు. అధిక సంఖ్యలో వివిధ రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తే, వాటిని మార్కెటింగ్‌కు తీసుకువెళ్లే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అవసరమైన వారికి హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డిలో శిక్షణ ఇప్పిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా స్వయం సహాయక గ్రూపులు (ఎస్‌హెచ్‌జి) మహిళలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పీహెయూసీడీ వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా అర్బన్ మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ మీనాక్షి ఖడ్గరాజు, పిడీ ఐసిడిఎస్ ఉమాదేవి, మార్పు ట్రస్ట్ డైరెక్టర్ సూయజ్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, నగర మాజీ మేయర్ తాడి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

పేర్ని నాని కేసులో విచారణ ముమ్మరం

(5వ పేజీ తరువాయి)

రవాణాకు సహకరించిన వారు ఎవరు, తదితర వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పేర్ని నానికి చెందిన గోడౌన్‌ల నుంచి బియ్యం మాయమైన ఘటనపై ప్రత్యేక పోలీస్ బృందాలు ప్రతి చిన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకుని విచారణ చేస్తుండటం గమనార్హం.

బియ్యం మాయం కేసులో నలుగురు అరెస్ట్

మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్‌లో బియ్యం మాయం కేసులో గోడౌన్ మేనేజర్ మానసతేజ, పౌరసరఫరాలశాఖ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, పెడన మండలం నందిగామకు చెందిన మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, బంటుమిల్లి మండలం పెనుమల్లికి చెందిన లారీ డ్రైవర్ బోట్ల మంగారావును మచిలీపట్నం తాలూకా పోలీసులు సోమవారం రాత్రి అరెస్ట్ చేశారు. వీరికి మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించిన అనంతరం కోర్టులో హాజరుపరిచారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	114,122, 133
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.40

మొక్కలు నాటి సంరక్షించాలి

ఉయ్యూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు మొక్కలునాటి సంరక్షించడం అందరి బాధ్యతని ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వి.సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో సోమవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్, పట్టణ సీఐ టీవీవీ రామారావుతో కలసి మొక్కలు నాటారు. వినయ్‌కుమార్, బి.మాణిక్యం, మురళి, అంజిబాబు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న నగరపంచాయతీ చైర్మన్ సత్యనారాయణ, సీఐ రామారావు



దాత దుట్టా రామచంద్రరావును సత్కరిస్తున్న మానవత వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,మారుబోయిన

జంక్షన్ మానవతకు శాంతి రథం అందజేత

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కష్టాల్లో ఉన్న తోటి వారిని ఆదుకున్నపుడే మానవత్వం పరఢ విల్లుతుందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.రామచంద్రారెడ్డి, మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మానవత కార్యాలయానికి సీనియర్ వైసీపీ నేత దుట్టా రామచంద్రరావు తన భార్య సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం రూ.లక్ష విలువ చేసే శాంతిరథం అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి దుట్టా రామచంద్రరావును అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుట్టా తనయుడు రవిబాబు, అల్లుడు శివభరత్ రెడ్డి, బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, జంక్షన్ శాఖ మానవత నాయకులు నారగాని కొండలరావు, జేవీవీ. సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, చెక్కా సుబ్బారావు, వడ్డి రాజేశ్వరరావు, దయాల ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ఆర్చరీ విజేత లేహ్యారెడ్డికి అభినందన

ప్రసాదంపాడు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జాతీయ నేషనల్ ఇండోర్ ఫీల్డ్ ఆర్చరీ పోటీల్లో అండర్ 14 కేటగిరిలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని కే.ఏ.ఎస్ లేహ్యారెడ్డి బంగారు పతకం సాధించిందని పాఠశాల వైస్ చైర్మన్ నరేంద్రబాబు, డైరెక్టర్ పరిమి పవన్‌చంద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి 29 వరకు లక్నోలో నిర్వహించిన ఈ పోటీల్లో 900 పాయింట్లకు గానూ 886 పాయింట్లు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థిని లేహ్యారెడ్డిని అభినందించారు.

దాసాంజనేయ స్వామి ఆలయానికి విరాళం

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక బాపులపాడు దాసాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన క్రిష్టవరపు విజయ్ రూ.10,116లు విరాళం అందించారు. సోమవారం విజయ్ తన కుటుంబ సభ్యులతో ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో నిర్వహించనున్న ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు వడ్డిల్లి లక్ష్మికి విరాళం అందజేశారు. అర్చకులు మారేపల్లి శ్రీనివాసాచార్యులు తీర్థప్రసాదాలు, స్వామి వారి ఆశీస్సులు అందించారు.

కుందేరు శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేయండి



కంకిపాడు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుందేరు గ్రామంలో అధ్వానంగా ఉన్న శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ మాల మహానా డు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు అన్నారు. పెనమలూరు మండలంలోని పోరం కి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడె ప్రసా ద్‌ను కలిసి శ్మశాన వాటిక అభివృద్ధి చేయా లంటూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

రియల్టర్లపై చర్యలు తీసుకోండి

పంట కాల్వల ఆక్రమణలపై రెవెన్యూ సదస్సులో టీడీపీ నేత శంకరబాబు ఫిర్యాదు

కంకిపాడు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పంట కాలువలను ఆక్రమిస్తూ ప్రహరీలు నిర్మిస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు అన్నారు. సోమవారం కంకిపాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ భవన్నారాయణను ఆయన కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంకి పాడు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వెంచర్లకు సంబంధించిన నిర్వాహకులు పంట కాలువలను ఆక్రమించేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. రెవెన్యూ, సీఆర్‌డీఏ అధికారులు తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ద్వారా అక్రమాలను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హెచ్చరించారు.



రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ భవన్నారాయణకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేత వెలగపూడి శంకరబాబు



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

భూ యాజమాన్య హక్కు కల్పించాలి

గన్నవరం : భూ యాజమాన్య హక్కును కల్పించాలని పలువురు రైతులు రెవెన్యూ అధికారులను కోరారు. సోమవారం వీఎన్‌పురం కాలనీలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఈ మేరకు తహసీల్దార్ కేవీ శివయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని కేసరపల్లి శివారులోని రీసేర్వే నెంబర్ 67లో భూమిని 26 మంది నిరుపేదలకు కేటాయించారని, కుటుంబ అవసరాలకు విక్రయించుకునే విధంగా జీవో నెంబర్ 596, 2023 ప్రకారం భూ యాజమాన్యం హక్కును కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీమౌనిక, డిప్యూటీ తహసీల్దార్ భవాని, వీఆర్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : భూమి కొలతల్లో తేడాలు, రీసర్వేల్లో తప్పులు, సరిహద్దు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యమని తహసీల్దార్ నాగభూషణం అన్నారు. రంగన్నగూడెంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. గత ప్రభుత్వం హయాంలో చేయించిన రీసర్వే వల్ల భూ విస్తీర్ణంలో తేడాలతో పాటు రికార్డుల్లో పేర్లు తప్పుగా నమోదయ్యాయని సరిచేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల గోపాలకృష్ణ, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీ నారాయణ, టీడీపీ అధ్యక్షుడు మొవ్వా వేణుగోపాల్, పంచాయితీ కార్యదర్శి పద్మ, వీఆర్‌ఓ సీమోను, గ్రామ సర్వేయర్ సుష్మ, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రతినిధి ఝాన్సీరాణి, కసుకుర్తి వెంకట శాస్త్రులు, కనకవల్లి శేషగిరిరావు పాల్గొన్నారు.



రంగన్నగూడెం సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగభూషణం

సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ లక్ష్యం

మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

గన్నవరం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వ రరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలలో భాగంగా ప్రచారయాత్ర సోమవారం గన్నవరం చేరింది. స్థానిక సంఘ కార్యాలయం వద్ద యూటీఎఫ్ జెండాను నాగేశ్వరరావు ఎగురవేసి మాట్లాడారు. విద్యారంగాన్ని పరిరక్షించుకో వాలన్నారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఆ దిశగానే అందరిని ఏకం చేసి యూటీఎఫ్ ముందుకు సాగుతుందన్నారు. కాకినాడలో జరగనున్న స్వర్ణోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆ స్వర్ణోత్సవాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై విశేష చర్చ జరుగుతుందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేపీ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి.కనకారావు, లెనిన్‌బాబు, నీలం ప్రభాకర్, మరీదు వరప్రసాద్, పి.ప్రసా దరావు, జి.రాజాబాబు, రవిబాబు, శివ ప్రసాద్, డి.కుమార్, కర్ర వరప్రసాద్, మాణిక్యాలరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గన్నవరంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఉయ్యూరులో యూటీఎఫ్ ర్యాలీ

మహాసభలు జయప్రదం చేయాలి

ఉయ్యూరు : కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు అన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జాతాను నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం కార్యాలయం వద్ద సోమవారం ఆయన ప్రారంభించగా, మాజీ జిల్లా కార్యదర్శి కేపీ విశ్వమోహన్ యూటీఎఫ్ పతాకావిష్కరణ చేశారు. యూటీఎఫ్ ఉద్యమగీతాలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కనకారావు, అధ్యక్షుడు హుస్సేన్, గౌరవ అధ్యక్షుడు లెనిన్‌బాబు, సహాధ్యక్షుడు నీలం ప్రభాకర్, జిల్లా కార్యదర్శి పీవీ రమణ, హబీబ్, తోట్లవల్లూరు, కంకిపాడు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు యూటీఎఫ్ మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు.



సైన్స్ ఎగ్జిబిషన్ విజేతలతో ఎంఈవో, హెచ్‌ఎం

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలి

ఉంగుటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించటంద్వారా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మరింత పట్టు సాధించేందుకు ప్రభుత్వం వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహిస్తోందని, విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదునుపెట్టడంద్వారా సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను రూపొందించటంలో విజ్ఞాన, సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ఎంఈవో-2 జె.సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో సోమవారం మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చోరగుడి అనిత, సైన్స్‌ఫెయిర్ కోఆర్డినేటర్ సుధాకర్, అమ్మన్న, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పులి శ్రీనివాసరావు, మండలంలోని జడ్పీ హైస్కూల్స్ నుంచి సుమారు 25మంది విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువశక్తితో మెరుగైన సమాజం

చినజీయర్ స్వామిజీ

పెనమలూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : యువతను శక్తివంతం చేయడం ద్వారా మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యపడుతుందని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి(చినజీయర్ స్వామి) పేర్కొన్నారు. సోమవారం స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల (డీమ్డ్‌టుబీ యూనివర్సిటీ) ప్రాంగణంలో విద్యార్థులతో స్వామి ఆత్మీయంగా మాట్లాడారు. స్వామి మాట్లాడుతూ, నైతిక విలువల ఆధారంగా సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గురించి తన అభిప్రాయాలను పంచుకొన్నారు. విలువలు, క్రమశిక్షణ, నైతిక బాధ్యతలను సమాజ నిర్మాణానికి ప్రాముఖ్యమైన పునాది రాళ్లుగా స్వామి అభివర్ణించారు. విద్యార్థులు వారి వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో సమగ్రత, దయ, సేవ అనే విలువలను ఆచరిస్తూ సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. విద్యలేకపోతే ప్రపంచం తనకుతానే కూలిపోతుందని, సిద్ధార్థ విశ్వవిద్యాలయం సమాజం, జాతీయ అభివృద్ధికి అంకితమైన వ్యక్తులను తయారు చేయడంలో నిబద్ధతగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమాన్ని ముందుగా చినజీయర్‌స్వామి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థుల ప్రశ్నలకు స్వామి సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యాజమాన్యం స్వామివారిని సన్మానించారు. కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు నాగభూషణం, వీసీ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రో వీసీ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.



పోరంకి టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

విద్యుత్ చార్జీల పెంపు భారం జగన్ సర్కారుదే : ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చార్జీల పెంపు భారం ముమ్మాటికీ జగన్ సర్కారుదేనని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పోరంకి టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కూటమి నేతలతో కలిసి మాట్లాడారు. విద్యుత్ చార్జీలను ఎన్నో సార్లు పెంచి రాష్ట్ర ప్రజల నడ్డి విరిచిన పాపం జగన్‌దేనన్నారు. 2014-2019 మధ్య టీడీపీ పాలనలో ఒక్కసారి కూడా తమ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచకుండా మిగులు విద్యుత్‌తో అధికారాన్ని వైసీపీకి అప్పగించామనీ, నిర్వహణ చేతగాక, విద్యుత్ సంస్థలను తన జేబుసంస్థలుగా మార్చుకొని నిర్వీర్యం చేసి వివిధ చార్జీల పేరుతో ప్రజలను దోచుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో విద్యుత్ చార్జీల పెంపుతో 1,29,000 కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలు మోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు వసూలు చేయడం ముమ్మాటికీ జగన్‌రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాల వల్లేనని తెలిపారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై ముప్పైరెండువేల కోట్ల రూపాయల భారం మోపాడని విమర్శించారు. జగన్ పాలనలో షైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారని గుర్తుచేశారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు చంద్రబాబు ప్రారంభించారని, దీనివల్లే రాష్ట్రం విద్యుత్‌లో మిగులు సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, జనసేన నేతలు ముప్పారాజా, తాతపూడి గణేష్, బీజేపీ నాయకులు యేకుల విజయేంద్ర, కూటమి నేతలు పాల్గొన్నారు.



ఆరుగొలనులో టీడీపీ సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు

టీడీపీతోనే అభివద్ధి, సంక్షేమం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తూ సంక్షేమ పథకాలను సకాలంలో అందించే టీడీపీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ద్వారా సహకరించాలని యూనిట్ ఇన్‌చార్జి చలసాని శ్రీనివాస్, అధ్యక్షుడు బేతా శేషకుమార్ వేర్వేరు కార్యక్రమాల్లో అన్నారు. ఆరుగొలను, కాకులపాడు టీడీపీ గ్రామ కమిటీల అధ్వర్యంలో సోమవారం టీడీపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లు గురవేశ్వరరావు, దాచే పరమానందం, రాజాన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

WANTED

» ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు 12 గం.ల డ్యూటీకి 45 సంవత్సరముల లోపు స్త్రీ / పురుషులు కావలెను. సంప్ర: 63002 05484, 73828 96676.
AJB- 746

» మెట్రో పాలిటన్ హోటల్ విజయవాడకు స్టాఫ్ కావలెను. 1) ఎలక్ట్రీషియన్ 2) ప్లంబర్ 3) హౌస్ కీపింగ్ బాయ్స్ 4) వెయిటర్స్ 5) సెక్యూరిటీ గార్డ్స్. ఆకర్షణీయమైన జీతం © 72888 85598
AJB- 1162

» బ్యూటీ పార్లర్ (Only for Ladies) లో పనిచేయుటకు అనుభవం గల లేడీ బ్యూటీషియన్ కావలెను. సంప్రదించండి. సెల్ : 96662 53939
AJB - 225298

TO-LET

» ఒన్‌టౌన్ నందు సింగల్ బెడ్‌రూమ్ ఈస్ట్ ఫేసింగ్ హౌస్ ఇంటికి, Shopకి లేదా గుడౌన్‌కి అద్దెకు కలదు. సంప్రదించుటకు సెల్ నెం.85010 74269
AJB -194386

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద్, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, సెల్ : 99854 01166
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానీపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

అమిత్‌షా రాజీనామా చేయాలి

వామపక్షాల నిరసన ప్రదర్శన

పెనమలూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానించిన హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని, దానికి ప్రధాని మోదీ జాతికి క్షమాపణలు చెప్పాలని సోమవారం వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కామయ్యతోపు సెంటరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్ ఖాసిం, సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి మున్నంగి నరసింహరావు, ఉప్పాడ త్రిమూర్తులు, పుసులూరి పాతాళలక్ష్మి, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలీబీ, విజయ్‌బాబు పాల్గొన్నారు.

కంకిపాడు : అమిత్ షాను బర్తరఫ్ చేయాలని కోరుతూ కంకిపాడు సెంటర్‌లో సీపీఎం, సీపీఐ నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంచకర్ల రంగారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెలగపూడి ఆజాద్, సీపీఎం మండల కార్యదర్శి తాడంకి నరేష్, వి. శివశంకర్, సీహెచ్ శ్రీ హరి, వి. జాన్‌మోజస్, జె. రవి, రెడ్డియ్య, కె. నాంచారయ్య, వి. వెంకటేశ్వ రరావు, ఎం. మాధవరావు, సత్యం, టి. దివ్య, పాశం రవి తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడు బస్టాండ్ సెంటర్‌లో..



కామయ్యతోపు సెంటరులో వామపక్షాల నిరసన

ఉయ్యూరు : అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం ఉయ్యూరులో సీపీఎం నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకుడు బి.రాజేశ్, బి.కీర్తి పాల్గొన్నారు.

గన్నవరం : అమిత్ షా వ్యాఖ్యాలకు నిరసనగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ రామ చంద్రజోషి, మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వర రావు, కట్టవరపు విజయరావు, నూతక్కి మోహనరావు, బెనర్జీ, మిరప నాగేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

ఉంగుటూరు : అంబేడ్కర్‌పై హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజా సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం ఉంగుటూరు సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టీవీ లక్ష్మణస్వామి, సీపీఎం మండల కార్యదర్శి అజ్మీర్ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి, పిల్లి రాజారావు, నాయకులు పులి శ్రీనివాసరావు, పిల్లి మహేష్, ఎస్‌కేఎం సలీం, చౌటుపల్లి ప్రభాకర్, జ్ఞానేంద్రరెడ్డి, ఎం. సంతోష్‌కుమార్, కె.ప్రసంగి, ఆటో యూనియన్ నాయకులు రవి, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉంగుటూరు సెంటర్‌లో..

హనుమాన్‌జంక్షన్ : అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం జంక్షన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలు నిరసన ర్యాలీ నిర్వహించారు. సీపీఎం బాపులపాడు మండల కార్యదర్శి బేత శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు తోట సాంబశివరావు, రాజనాల సురేష్, అజ్మీర వెంకటేశ్వరరావు, చింతా రాఘవులు, బర్రె లెనిన్, చింతా సూరిబాబు పాల్గొన్నారు.



గన్నవరం అంబేడ్కర్ విగ్రహం వద్ద ..



హనుమాన్ జంక్షన్‌లో..

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
© సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 540

వాసవి క్లబ్ విదర్భకు 20 అవార్డులు



గుడివాడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : వాసవి క్లబ్ వనిత విదర్భకు 20 అవార్డులు వచ్చాయని క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు తాతా రజినికుమారి తెలిపారు. క్లబ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి 2025 నూతన సంవత్సర కమిటీని ఎన్నుకున్నారు. పలు విభాగాల్లో 10 అవార్డులు దక్కాయని, మొత్తం 20 అవార్డులు వచ్చాయన్నారు. అధ్యక్షులుగా చలువాది లక్ష్మీ సురేఖ, కార్యదర్శి బొండా వల్లి, కోశాధికారిగా గోకవరపు రోహిణి, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. పూర్వ అధ్యక్షులు గోళ్ళ మధులత, కొత్త జ్యోతి, రవ్వ గిరిజ, జల్లా సుధారాణి, విజయలక్ష్మీ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గుడివాడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించడం అభినందనీయమని డీఈవో పి.వి.జె రామారావు అన్నారు. ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మెటీరియల్‌ను ఉపయోగించుకుని నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. డీవైఈవో పద్మారాణి, ఎంఈవోలు, డీసీఈబీ కార్యదర్శి షేక్ జాన్‌సాహెబ్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, నాయకులు పి.వి.ఎన్.డి ప్రసాద్, పూజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నందివాడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తుమ్మలపల్లి గ్రామ శివార్లలో పేటా ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి రూ.5220 నగదు, రెండు బైక్‌లు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. గ్రామాల్లో పేకాట, కోడిపందాలు, చిత్తులాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టిడ్కో కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : గత పాలకుల తప్పిదాలతో టిడ్కో కాలనీ సమస్యలను అధికమయ్యాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, టిడ్కో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టిడ్కో కాలనీలో అనేక సమస్యలున్నాయని, వాటిని పరిష్కరించడం ఇబ్బందికరంగా ఉందన్నారు. వారి ఇబ్బందులను తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఎన్‌టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ వి.శ్రీనివాసరావు, మున్సిపల్ ఇంజినీర్ ప్రసాద్, టిడ్కో ఎస్‌ఈ చిన్నోడు, డీఈ సుధాకర్, ఏఈ గణేష్, టీడీపీ నాయకులు చేకూరి జగన్మోహనరావు, పెద్దు శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, పేదవర్గాలకు వైద్యసేవలందేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజావేదికలో నియోజకవర్గంలోని 25 మందికి మంజూరైన రూ.56,95,837 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్టేడియం కమిటీ కృషి అభినందనీయం

క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న స్టేడియం కమిటీ కృషి అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్టేడియం కమిటీ కార్యాలయంలో స్టేడియం డైరీ-2025ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, సభ్యులు లక్ష్మీప్రసాద్, రవికుమార్, నాయకులు చేకూరి జగన్మోహనరావు, స్టేడియం మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వై విష్ణుప్రసాద్

బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కూచిపూడి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో జె.విమాదేవి పేర్కొన్నారు. మొవ్వ సీడీపీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లిదండ్రులు ఆడపిల్లల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. బాలికల్లో వస్తున్న శారీరక, మానసిక మార్పులను గమనిస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అందరూ నడుం బిగించాలన్నారు. డాక్టర్ డి.సుధారాణి, డాక్టర్ సిహెచ్.మహిత, ఈవోఆర్‌డి పరమాత్మ, సిడిపివో సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

పామర్రు : సామాజిక రుగ్మతగా మారిన బాల్యవివాహాల నిర్మూలన అందరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో సి.భానుశ్రీ అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో పౌరుల పాత్రపై మండ పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో కె.జ్యోతి మాట్లాడుతూ, యుక్తవయస్సులో ఉన్న పిల్లల నడవడికను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల అనర్థాలను వివరించారు. ఎస్సై రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మహిళ రక్షణ చట్టాలపై మహిళల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత అంగన్వాడీ, మహిళ సంరక్షణ కార్యదర్శులు తీసుకోవాలన్నారు. మండల వైద్యాధికారి ఖాన్ సంపూ ర్ణ ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఎంఈవో గుమ్మడి పద్మవాణి, సూపర్ వైజర్లు విజయకుమారి, మహిళ సంరక్షణ కార్యదర్శులు, పాల్గొన్నారు.

గుడివాడ : కిశోరి వికాసం ద్వారా లింగవివక్షత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో బి.వై విష్ణుప్రసాద్ అన్నారు. కైకాల సత్యనారాయణ పురపాలక కళా మందిరంలో కిశోరి వికాస కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. లింగ వివక్షత, నైపుణ్యం, ఉపాధి, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, ఆత్మరక్షణ, మానవ అక్రమ రవాణ, బాల్య వివాహాలను అరికట్టడం, లైంగిక వేధింపుల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఐసీడీఎస్ అధికారిణి ఫ్లోరెన్స్, టూటౌన్ సీఐ సి.హెచ్ నాగప్రసాద్, ఏపీఎం సి.హెచ్ ప్రసాద్‌కుమార్, ఐసిపిఎస్ శిరీష, హెల్త్ కన్వీనర్ రామారావు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికల బంగారు భవిష్యత్‌కు పునాది

పెదపారుపూడి : కిశోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి అన్నారు. పెదపారుపూడి వెలుగు కార్యాలయంలో కిషోరి వికాసం కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ఆమె ప్రారంభించారు. ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసు కోగలిగేలా, సమగ్రాభివృద్ధి సొంతం చేసుకునేలా ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఎంఈవో శ్రీనివాసరావు, ఈవోపిఆర్‌డి వంగా శ్రీనివాస్ (వంశీ), అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు శివనాగమణి, అరుణ కుమారి, ప్రధానోపాధ్యా యురాలు భవాని, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గం

గుడివాడ రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్ -1 నుంచి 5 వరకు మండలం యూనిట్ అధ్యక్షురాలిగా కె.అనూల (చిరుచింతల) ఎన్నికయ్యారు. కార్యదర్శిగా వి.హరికృష్ణ (బిళ్లపాడు), ఉపాధ్యక్షురాలిగా అవ్వమ్మ (కల్వపూడి అగ్రహారం), సంయుక్త కార్యదర్శిగా కె.రఘుబాబు (వలివర్తిపాడు), కోశాధికారిగా ఎస్.దేవి చరణ్ (శేరిదింటకుర్రు) ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఎంపీడీవో డి.వై.విష్ణుప్రసాద్ అభినందించారు.

మొవ్వ మండల ఆర్ఎంపీ వైద్యుల ..



ఎన్నికైన ఆర్ఎంపీలు

కూచిపూడి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మొవ్వ మండల ఆర్ఎంపీ వైద్యుల కార్యవర్గ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. కూచిపూడిలోని ఆ శాఖ ప్రతినిదులు సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా వి.విష్ణువర్ధన్ రావు, గౌరవ అధ్యక్షుడిగా బి.శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా కె.రాజేంద్ర, కోశాధికారిగా మతిన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు. బి.వెంకటరాజు, బాపయ్య, రాంబాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



వీకేఆర్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న కళాశాల కార్యదర్శి వేములపల్లి కోదండరామయ్య

విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం

గుడివాడ, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి) : క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక పటుత్వాన్ని పెంచుతాయని కళాశాల కార్యదర్శి వేములపల్లి కోదండ రామయ్య అన్నారు. వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో రెండురోజుల పాటు జరిగే వీకేఆర్ స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్‌లను అందజేశారు. కళాశాల బీటెక్, ఎంబీఏ విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, త్రోబాల్, షాట్‌పుట్, క్రికెట్, టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొన్నారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.హెచ్.వి ప్రసాదరావు, స్పోర్ట్స్ మీట్ సమన్వయకర్త జి,మురళీకృష్ణ, పీడీ బ్రహ్మం, డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో బాలాజీ

మున్సిపల్ పాఠశాలల ఆటల పోటీలు ప్రారంభం

గుడివాడ, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి) : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ అర్బన్ ఉన్నత పాఠశాలల ఆటల పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గుడివాడ ఎంఈవో బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. బాలుర ఖో-ఖో పోటీల్లో ఎస్పీఎస్ ఉన్నత పాఠశాల ప్రథమ, ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల ద్వితీయ, కబడ్డీ పోటీల్లో ఎస్‌పీఎస్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల ఖో-ఖో పోటీల్లో ఎస్పీఎస్‌ఉన్నత పాఠశాల ప్రథమ, ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, కబడ్డీ పోటీల్లో ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రథమ, ఎస్.పి.ఎస్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. డీసీబీ కార్యదర్శి షేక్ జాన్ సాహెబ్, ప్రధానోపాధ్యాయులు శొంఠి శ్రీనివాసరావు, వ్యాయామోపాధ్యాయులు మడక ప్రసాద్, వై.కిరణ్‌కుమార్, సి.హెచ్ అప్పలస్వామి, ఎం.జయ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ క్రికెట్ విజేత విద్యాలయ



విజేతలను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ విజయభాస్కర్

గుడివాడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ప్రైవేట్ స్కూల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ పోటీల్లో విద్యాలయ విజేతగా నిలిచిందనిపాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలిపారు. రాజేంద్రనగర్‌లోని పాఠశాల ఆవరణలో డివిజన్ స్థాయిలో వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. కబడ్డీ, ఖో-ఖో తదితర పోటీల్లో విద్యాలయ విద్యార్థులు రన్నర్ లుగా నిలిచారన్నారు. డైరెక్టర్ శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ స్టార్ షైనింగ్ విద్యార్థుల ప్రతిభ



గుడివాడ రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కాకినాడలో జరిగిన కరాటే పోటీల్లో, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన వివిధ రకాల పోటీ ల్లో శ్రీ స్టార్ షైనింగ్ పాఠశాల విద్యా ర్థులు పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం లింగమనేని స్రవంతి, లింగమనేని జగదీష్ అభినందించారు. కోచ్ రామకృష్ణ, పీఈటీ ఇబ్రహీంకు అభినందనలు తెలియజేశారు.

సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శించిన కలెక్టర్



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్ బాలాజీ

పమిడిముక్కల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ డీకే బాలాజీ సందర్శించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, సోలార్ ఎనర్జీ, ధాన్యంలో తేమ శాతం తగ్గించే విధానం, బాలికల సెక్యూరిటీ అంశాలను ఆసక్తిగా తిలకించారు. ప్రదర్శనలో అంశాలను విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. పమిడిముక్కల, అగినపర్రు, కపిలేశ్వరపురం, తాడంకి, ఐనపూరు, మేడూరు, హనుమంతపురం, చోరగుడి పాఠశాల పాఠశా లల విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈవో -2 ఎస్.శ్రీనివాస్, ఇన్‌చార్జ్ హెచ్ఎం అరుణ పాఠశాల పరిస్థితి కలెక్టర్‌కు వివరించారు.

రెవెన్యూ సదస్సులతో రైతులకు మేలు



చౌటపల్లి రెవెన్యూ సదస్సులో అర్జీ అందిస్తున్న మాజీ వీఆర్వో అట్లూరి గాంధీ

గుడివాడ రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులలో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని తహసీల్దార్ రామకోటేశ్వరరావు అన్నారు. చౌటపల్లి రెవెన్యూ సదస్సులో ఆయన అర్జీలు స్వీకరించారు. 14 మంది వివిధ అంశాలపై అర్జీలు అందజేశారని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం చేయటానికి తమవంతు కృషి చేస్తామన్నారు. సర్పంచ్ వెలగలేటి రమ్య, ఆర్ఐ నాగబాబు, టీడీపీ నాయకులు రమణ ప్రసాద్, పాల్గొన్నారు.

పెదపారుపూడి : రెవెన్యూ సదస్సులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల రీ సర్వే డిటి సుందర్ రావు సోమవారం అన్నారు. వానపాముల గ్రామపంచాయతీ వద్ద జరిగిన రెవెన్యూ సభలో వివిధ సమస్యలపై ఐదు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామసర్పంచ్ పాతూరి రమేష్, రైతులు పాల్గొన్నారు.

పమిడిముక్కల : లంకపల్లిలో సోమవారం నిర్వహించిన రెవెన్యూసదస్సులో వివిధ సమస్యలకు సంబంధించి ఎనిమిది అర్జీలు డిప్యూటీ తహసీల్దార్ కె. ఏసుపాదం స్వీకరించారు. సర్పంచ్ వి. రత్నకుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ చైర్మన్లకు శిక్షణ నేడు

గుడివాడ రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గుడివాడ మండలంలోని రూరల్, అర్బన్‌లోని వివిధ పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఈనెల 31వ తేదీన గుడివాడ ఆర్‌సీఎం పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో బాలాజీ సోమవారం తెలిపారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ల శిక్షణ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పాఠశాలల బలోపేతం కోసం వివిధ అంశాలపై శిక్షణా తరగతులు ఉంటాయి.

లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదు

పెదపారుపూడి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర వేడుకల్లో లౌడ్ స్పీకర్లు, మ్యూజిక్ సిస్టమ్‌లకు అనుమతి లేదని ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని కుటుంబసభ్యులతో కలిసి ఇంటిలోనే జరుపుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని, పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి

ఆటల పోటీల్లో ఏఎన్ఎం విద్యార్థుల ప్రతిభ

పామర్రు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల డెమోక్రటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడలో జరిగిన డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో పామర్రు ఏఎంఎం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. విజేతలను, కోచ్ ప్రసన్నకుమార్‌ను ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జె.శామ్యూల్ సోమవారం అభినందించారు. ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచి బహుమతులు సాధించినట్టు ప్రిన్సిపాల్ ఎండి రఫీ తెలిపారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి

గుడ్లవల్లేరు, డిసెంబరు, 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం లక్ష్యంగా యూటీఎఫ్ పనిచేస్తోందని సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ఎ ఉమామహేశ్వరరావు అన్నారు. జనవరి 5 నుంచి 8 వరకూ కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవాల్లో మిత్రులందరూ విశేషంగా పాల్గొనాలని కోరుతూ నిర్వహిస్తున్న ప్రచార యాత్ర సోమవారం గుడ్లవల్లేరు గ్రామానికి చేరుకొంది. తొలుత అంబేద్కర్ విగ్రహాన్కి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఉమామహేశ్వరరావు ఉపన్యసించారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు చేస్తూ పరిష్కారాలకు కృషిచేసే సంఘం అని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, కనకారావు, గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్, జిల్లా కార్యదర్శులు ఎల్.నరేంద్ర,ఏ.వి.వరలక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి పి.హరిశీనివాస్, యూటీఎఫ్ నాయకులు కె.ఎల్.శ్రీనాథ్,ఎం.శివశ్రీ, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ : యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉయ్యూరులో ప్రారంభమైన ప్రచార జాత సోమవారం గుడివాడ చేరుకుంది. నెహ్రూచౌక్ సెంటర్‌లో ప్రచారజాతకు ఘనస్వాగతం పలికారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకరావు, జిల్లా అధ్యక్షులు షౌకత్ హుసేన్, గౌరవాధ్యక్షులు బాబు, సహా అధ్యక్షులు నీలం ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి సీతారామయ్య, వరలక్ష్మీ, గోపాలకృష్ణ, చలసాని శ్రీను పాల్గొన్నారు.





కూచిపూడిలో నిరసన ర్యాలీలో వామపక్ష నాయకులు.. పామర్రు సెంటర్‌లో..

అమిత్‌షా రాజీనామా చేయాలి



నెహ్రూచౌక్ సెంటర్‌లో నిరసన

గుడివాడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానిస్తూ పార్లమెంటు సాక్షిగా వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్పీపీ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నెహ్రూచౌక్ సెంటర్‌లో వామపక్షాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దళిత సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, గంజివరప్రసాద్, సింగవరపు రాంబాబు, వామపక్ష నాయకులు చింతలూరి సత్యనారాయణ, పి.రజిని. బి.అరుణ, లంకా సురేంద్ర, రేపాని కొండ, విజయకుమార్, ప్రకాష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. .

కూచిపూడి : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. కూచిపూడిలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వామపక్ష పార్టీల నేతలు శీలం నారాయణరావు, వాకా రామచంద్రరావు, మద్దుల బసవయ్య, కె.వి.అప్పారావు, కొండా నాగేశ్వరరావు, పామర్తి కోటేశ్వరరావు, బోరుకాటి నరసింహరాజు, కాకి రాజశేఖర్ పాల్గొన్నారు.

పామర్రు : అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడిన హోంమంత్రి అమిత్‌షా తక్షణమే తన పదవికి రాజీనామాచేసి దళితులకు, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. సీపీఎం, బీఎస్పీ సంయుక్త ఆధ్వర్యం లో పామర్రులో నిరసన తెలిపారు. ఒడుగు గంగాధర్‌ప్రసాద్, ముళ్లపూడివిల్సన్, వేము పెదబాబు, కాటూరి నాగభూషణం, పి. ప్రసాద్, దాసరి భానుకుమార్, జార్జి ముల్లర్, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

TO-LET

➤ ఒన్‌టౌన్ నందు సింగల్ బెడ్‌రూమ్ ఈస్ట్ ఫేసింగ్ హౌస్ ఇంటికి, Shopకి లేదా గుడౌన్‌కి అద్దెకు కలదు. సంప్రదించుటకు సెల్ నెం.85010 74269

AJB -194386

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నిర్మించబడిన /క్లెయిమ్స్‌కు, వ్యక్తి వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

రూ. 220/- కలర్ 30% EXTRA

మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.

లీగల్ ప్రకటనలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్

పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్)
కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.540

జిల్లా న్యాయాధికారి సబ్‌జైలు తనిఖీ


ఖైదీల సమస్యలు తెలుసుకుంటున్న అరుణసారిక

అవనిగడ్డ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డలోని సబ్ జైలును జిల్లా న్యాయాధికారి అరుణ సారిక సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఎల్‌సీపే కార్యదర్శి కె.వి.రామకృష్ణ, పీడీ ఎంఐ గోపినాథ్‌లతో కలిసి సబ్ జైలు తనిఖీ చేసిన ఆమె ఖైదీలకు అందుతున్న భోజనం, న్యాయ సహాయం గురించి ఆరా తీశారు. వంటశాల, ఖైదీల గదులు, ఇతర సౌకర్యాలు తనిఖీ చేశారు. వారి వెంట న్యాయవాది శివనాగరాజు, కోర్టు సిబ్బంది ఉన్నారు.


ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీ పాఠశాలను సందర్శించిన మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు ఎం.ఏ.షరీఫ్

మైనారిటీ పాఠశాలకు సొంత భవనాలు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీ పాఠశాలకు సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ అన్నారు. చిలకలపూడిలోని ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీ పాఠశాలను సందర్శించారు. నిలిచిపోయిన భవన నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో షరీఫ్ ముఖాముఖి మాట్లాడారు. నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫర్నానా, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ సూహరా ఆలీషా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. రాయన్న, ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు హసీంబేగ్, అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం

పెడన మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం

పెడన, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పెడన మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ఎన్నిక వాసవీ ప్రార్థనా మందిరంలో ఆదివారం జరిగింది. అధ్యక్షుడుగా దేసు శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడుగా కొత్త ఫణిభూషణరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా జల్లూరి చిట్టికోటయ్య, ఉపాధ్యక్షుడుగా మామిడి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా యెండూరి లక్ష్మీకాంతరావు, కార్యదర్శిగా పద్మనాభుని వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కొల్లిపర నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య ప్రముఖులు సన్నిధి నాగసాయి, కొల్లూరి చిన్నా పర్యవేక్షించారు.


హిందూ కళాశాలలో యువకెరటాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మెప్మా పీడీ సాయిబాబు, టీడీపీ నేత గోపీచంద్ తదితరులు

యువ కెరటాలు ఏర్పాట్ల పరిశీలన

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం పద్మావతి జూనియర్ కళాశాల విశాల ప్రాంగణంలో జనవరి 3, 4 తేదీల్లో నిర్వహించనున్న యువకెరటాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పిలుపు నిచ్చారు. యువకెరాల ఏర్పాట్లను మెప్మా పీడీ సాయిబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, కో ఆర్డినేటర్ ఆనంద్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. కో-ఆర్డినేటర్ ఆనంద్, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి సాల్మన్‌రాజు, లేడీయాంప్తిల్ కళాశాల లెక్చరర్ లంకిశెట్టి హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.


బందరులో నిరసన తెలుపుతున్న వామపక్షాలు


మోపిదేవిలో నినాదాలు చేస్తున్న వామపక్షాల నాయకులు


చల్లపల్లిలో నిరసన తెలియజేస్తున్న వామపక్షాల నాయకులు

అమిత్ షా రాజీనామాకు వామపక్షాల డిమాండ్

అంబేడ్కర్‌పై వ్యాఖ్యలకు నిరసన వెల్లువ

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్‌పై పార్లమెంటు సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. వామపక్షాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, దేవభక్తుని నిర్మల, చంద్రపాల్, కొడాలి సుజాత, ఈశ్వరరావు, యూనస్, ధనుంజయరావు పాల్గొన్నారు.

ఘంటసాలపాలెంలో..

ఘంటసాల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అం బేడ్కర్‌ను అవమానపరిచేలా మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో ఘంటసాలపాలెంలోని .అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలియజేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పదవి పొంది, అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. సీపీఎం మండల పార్టీ కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, బలే రమేష్, గొరుముచ్చు భాస్కరరావు, కర్ర సత్యనారాయణ, గొరుముచ్చు గంగాధరరావు, గొరుముచ్చు వీరాంజనేయులు, గొరుముచ్చు ధనలక్ష్మి, చిర్ల వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.


కోడూరు, ఘంటసాలపాలెంలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

మోపిదేవిలో..

మోపిదేవి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ను అవమానపరిచేలా పార్లమెంట్ సాక్షిగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని కోరుతూ సోమవారం మోపిదేవిలో నిరసన తెలిపారు. వామపక్ష పార్టీల నాయకులు బండి ఆదిశేషు, సిహెచ్.రాజశేఖర్, కర్రా వెంకటేశ్వరరావు, మద్దాల వెంకటేశ్వరరావు, కొమ్ము జయరావు, ఆటో, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

కోడూరులో..

కోడూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత.అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ సీపీఎం, సీపీఐ నేతలు కోడూరు ప్రధాన సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం నిరసన తెలిపారు. వామపక్ష నేతలు పి.మోహనరావు, జొన్నలగడ్డ గోపాలరావు, తమ్మా రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చల్లపలిల్లో..

చల్లపల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలనీ, పదవికి రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం చల్లపల్లి సెంటరులో నిరసన చేపట్టారు. సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సీపీఎం ఎంఎల్ నాయకులు పరుచూరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల సృజనకు అద్దం పట్టిన విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు


జైహింద్ సెకండరీ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవో దుర్గాప్రసాద్

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం జైహింద్ సెకండరీ పాఠశాలలో మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల సృజనకు అద్దం పట్టింది. ఎంఈవో దుర్గాప్రసాద్ పర్యవేక్షించారు. రుద్రవరం ఏపీ రెసిడెన్షియల్ విద్యార్థి పి. సుకుమార్ ప్రదర్శించిన స్మార్ట్ ఇరిగేషన్ సిస్టం, రుస్తుంబాద మునిసిపల్ విద్యార్థి పి. పవన్‌వెంకటకుమార్ ప్రదర్శించిన ఆటోమేటిక్ గేట్ ఆపరేటింగ్ సిస్టం, ఉపాధ్యాయుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ బీసీ బాలికల రెసిడెన్షియల్ ఉపాధ్యాయురాలు ఎస్.స్వాతి ప్రదర్శించిన అంశానికి ప్రథమ బహుమతి లభించారు. ఇదే పాఠశాల విద్యార్థినులు కె. లిఖిత, ఎస్. కావ్య, ఎం. గ్లోరియా, లైకాలు క్విజ్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. ఎంఈవో ఎం.వి.ఎస్.డి. దుర్గాప్రసాద్, ఎంఈవో 2 వై.ఎస్.ఆర్.కె. గురుప్రసాద్, మండల సైన్స్ ఆఫీసర్ వి. శ్రీనివాసరావు, జైహిం ద్ పాఠశాల హెచ్‌ఎం సూర్యనారాయణ, చిలకలపూడి హైస్కూల్ హెచ్‌ఎం కృష్ణమూర్తి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు.


మోపిదేవి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

మోపిదేవి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ విశేషంగా ఆకట్టుకుంది. ఎంఈవో సాగర్ ప్రదర్శ నను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విజ్ఞాన ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉపాధ్యాయుల కేటగిరిలో మోపిదేవి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఏర్పాటు చేసిన ఏకో ఫ్రెండ్లీ శానిటరీ న్యాప్‌కిన్ అంశం ప్రథమ స్థానం సాధించింది. వ్యక్తిగత కేటగిరిల క్లినికల్ ఎక్విప్‌మెంట్ అంశంపై వెంకటాపురం జడ్పీ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థుల గ్రూపు అంశంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ అంశంపై బీసీ బాలుర పాఠశాల విద్యార్థులు కె.కార్తికేయ, వి.శ్యామ్ ప్రథమ స్థానంలో నిలిచారు. మండల స్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో బీసీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు జె.అతిప్, వై.అక్షయ్ కుమార్, ఏడుకొండల స్వామి ప్రథమ స్థానంలో నిలిచారు. బి.బుల్లయ్య, కేతన, పి.నాగ శివజ్యోతి మోపిదేవి గురుకుల పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధిం చారు. జిల్లాస్థాయి సైన్స్ ప్రదర్శనలో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు పాల్గొంటారని ఎంఈవో తెలిపారు.

మేథస్సుకు పదును


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో హరనాథ్

పెడన రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల మేథస్సు పెంపునకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని ఎంఈవో హరనాథ్ అన్నారు. బల్లిపర్రు గురుకుల పాఠశాలలో మండల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. విద్యార్థులకు క్విజ్ పోటీలతో పాటు పలు అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముందస్తు వరదల గుర్తింపు, ఆధునిక వ్యవసాయం, 3డి షేప్ టూ 2డి షేప్ ప్రదర్శనలు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యాయి. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు తందజేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. రూతమ్మ, కె విజయ, పి వెంకన్న న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జనవరి 2న గుడివాడలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో విజేతలు పాల్గొంటారని ఎంఈవో హరనాథ్ తెలిపారు.

గ్రామపంచాయతీని రెవెన్యూ గ్రామం చేయాలి

ఘంటసాల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఘంటసాలపాలెంను రెవెన్యూ గ్రామంగా విభజన చేయాలని సర్పంచ్ దోనె రజని కోరారు. సోమవారం మచిలీపట్నంలో జరిగిన మీ కోసం కార్యక్రమంలో అర్జీని అందించి సమస్యను వివరించారు. ఘంటసాలపాలెం గ్రామపంచాయతీకి సరైన ఆర్థిక వనరులు లేకపోవటంతో గ్రామపంచాయతీ పరిధి ఎక్కువగా ఉండటం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో జరపలేకపోతున్నామన్నారు.

కనపర్తిని కలసిన టీడీపీ నేతలు

కోడూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావును మండల టీడీపీ నాయకులు అవనిగడ్డలోని టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, గోగినేని సోమశేఖరరావు, రవీంద్రాబు సత్యనారాయణ, విఠల్ రావు, హనుమంతు, బండే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వరి కుప్పల దగ్ధం కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి

కోడూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వరి కుప్పలు దగ్ధం కేసులో పోలీసులు సమగ్ర విచారణ చేసి తగు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకుడు మండలి వెంకట్రామ్ కోరారు. నక్కవానిదారి గ్రామంలో బాధిత రైతులు అప్పికట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి), అప్పికట్ల నాంచారయ్యలను వెంకట్రామ్ పరామర్శించారు. కడవకొల్లు నాంచారయ్య, కడవకొల్లు శ్రీనివాసరావు, యర్రంశెట్టి దామోదర్‌రావు, కోట సుబ్బారావు, ఉల్లి శేషగిరిరావు, దామెర్ల నారాయణ, పద్యాల ప్రసాద్, సిద్ధినేని అశోక్, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి సాయం

నక్కవానిదారి గ్రామంలో అగ్ని బాధిత అప్పికట్ల సుబ్బారావు కుటుంబసభ్యులను జనసేన నేత వెంకట్రామ్ పరామర్శించి రూ.5 వేలు అందజేశారు. నిత్యావసర సరుకులు, కూరగాయలు, 25 కేజీల బియ్యం జనసేన నాయకులు యర్రంశెట్టి దామోదర్‌రావు, చిట్టిప్రోలు ఉత్తేజ్ అందించారు. నాంచారయ్య, శ్రీనివాసరావు, కోట సుబ్బారావు,వెంకట ప్రసాద్, అశోక్ నాయుడు, దావు మల్లి పాల్గొన్నారు.



దివ్యాంగులను ఆదుకుంటాం : కొల్లు నీలిమ

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులకు సాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి, కొల్లు ఫౌండేషన్ ఫౌండర్ కొల్లు నీలిమ అన్నారు. దివ్యాంగులకు వీల్‌చైర్ అందజేశారు. నీలిమ మాట్లాడుతూ, కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సేవలు చేస్తున్నామన్నారు.

ఎస్టీలకు వస్త్రాలు, దుప్పట్ల పంపిణీ

నాగాయలంక, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నెహెమ్యా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం మర్రిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన 30 మంది చిన్నారులకు నూతన వస్త్రాలు, 15 మంది కాలనీ వాసులకు దుప్పట్లను పంపిణీ చేశారు. పాస్టర్ పాల్ నెహెమ్యా, సుకన్య పాల్, బండ్రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అత్యాచారాల నిరోధం అందరి బాధ్యత

గూడూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కిశోర బాలికలపై అత్యాచారాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఐసీడీఎస్ సీడీపీవో గ్లోరీ అన్నారు. మండల కార్యాలయంలో కిశోర వికాసంపై శిక్షణ నిర్వహించారు. డాక్టర్ తరుణ్‌శంకర్, ఇన్‌చార్జి ఎంపీడీవో బి. రాజేశ్వరి, మానవ హక్కుల ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గోవాడ ప్రశాంతి, ఎంఈవో పి. సుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉషశ్రీ, రేవతి, వెలుగు పిడి తదితరులు పాల్గొన్నారు.

కిశోర వికాసంపై శిక్షణ

చల్లపల్లి : కిశోర వికాసం మండల స్థాయి శిక్షణ తరగతులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగాయి. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో రవిశంకర్, కార్యదర్శి పివి.మాధవేంద్రరావు, ఐసీడీఎస్ లీగల్ అడ్వైజర్ శైలజ, డీసీపీ కోఆర్డినేటర్ కిషోర్, సీహెచ్‌వో సుమతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సిహెచ్.ఆదిలక్ష్మి, విశ్రాంతమ్మ, హెచ్‌ఎం కైతేపల్లి దాస్ పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేత తాళ్లపాలెం బేగ్ జట్టు

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో తాళ్లపాలెం బేగ్ టీమ్ విజేతగా నిలిచింది. రన్నర్స్‌గా ఎంటీఎం స్ట్రైకర్స్ టీమ్ నిలిచారు. తుమ్మలపాలెం జట్టు మూడో స్థానంలో, వాటర్ ట్యాంకు జట్టు నాల్గో స్థానం సాధించాయి. విజేతలకు జనవరి 3, 4 తేదీల్లో హిందూ కళాశాల ప్రాంగణంలో జరిగే యువకెరటాల్లో బహుమతులు అందచేస్తారని కొల్లు ఫౌండేషన్ డైరెక్టర్ కొల్లు పునీత్‌చంద్ర తెలిపారు. హసీంబేగ్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

పది మందికి సీఎం సాయం

అవనిగడ్డ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పేదల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన పది మంది లబ్ధిదారులకు రూ.8.59 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ నిధుల ఆమోద పత్రాలను ఆయన అందజేశారు. బండే శ్రీనివాసరావు, మేడికొండ విజయ్, బండే రాఘవ పాల్గొన్నారు.

తరకటూరు కార్యదర్శిపై ఫిర్యాదు

గూడూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తరకటూరు కార్యదర్శి ఎన్. సాంబశివరావు అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు గ్రామ పంచాయతీ ఏడు చెరువులకు పాటదారులు కట్టిన ఇంటి, నీటి పన్ను సొమ్ము పంచాయతీకి జమ చేయలేదని ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎలక్ట్రిక్ సామాన్ల కొనుగోలు, శానిటేషన్, సింగల్ క్లియరెన్స్‌లో కూడా సర్పంచ్‌తో కలసి అవకతవకలు జరిగాయని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

ఘంటసాల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): లంకపల్లి గ్రామంలో ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ జరిగింది. ఉపాధ్యాయుడు లుక్కా కోటేశ్వరరావు దంపతులు ఈ నెల 24వ తేదీన విజయవాడలో నివాసముంటున్న కుమార్తె వద్దకు వెళ్లారు. సోమవారం ఇంటి తలుపులు తీసి ఉన్నట్లు గుర్తించి స్థానికులు ఆయనకు సమాచారం అందించారు. కోటేశ్వరరావు వచ్చి చూసి బీరువాలోని నగలు, నగదు కన్పించలేదు. 75 గ్రాముల బంగారం, రూ.50 వేల నగదు మొత్తం 2.50 లక్షలు చోరీకి గురైనట్లు కోటేశ్వరరావు పోలీసులకు తెలిపాడు.



➤ ఒన్‌టౌన్ నందు సింగల్ బెడ్‌రూమ్ ఈస్ట్ ఫేసింగ్ హౌస్ ఇంటికి, Shopకి లేదా గుడౌన్‌కి అద్దెకు కలదు. సంప్రదించుటకు సెల్ నెం. 85010 74269
AJB - 194386





కొంచెం ఇష్టం

కొంచెం కష్టం

ఎన్టీఆర్, కృష్ణాజిల్లావాసులకు ఈ ఏడాది తీపిచేదుల మేలు కలయికగా మిగిలింది. తొలి ఆరు నెలలు వైసీపీ అరాచక పాలనలో మగ్గిన ప్రజలకు మలి ఆరునెలల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉపశమనం లభించింది. ఎన్నికల ఏడాది కావడంతో తొలి ఆరునెలల్లో వైసీపీ నేతలు చేసిన ఆగడాలకు అంతే లేకుండా పోయింది. ఈ ఏడాది ఏప్రిల్ 2న మూడు రాజధానులపై ర్యాలీ నిర్వహిస్తున్న మొండితోక బ్రదర్స్‌ను ప్రశ్నించినందుకు వారి అనుచరగణం నందిగామలో ఇద్దరిపై దాడి చేశారు. గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న వంశీ ఎన్నికలకు ముందు పలువురు టీడీపీ నేతలపై దాడులకు తెగబడ్డారు. మచిలీపట్నంలో పేర్ని నాని తనయుడు కిట్టు, ఆయన అనుచరగణం కూడా రెచ్చిపోయింది. తారస్థాయికి చేరిన వైసీపీ ఆగడాలకు ఎట్టకేలకు ప్రజలు ముగింపు పలికారు.

- విజయవాడ - ఆంధ్రజ్యోతి







కూటమి పాలనతో అరాచకానికి స్వస్తి.. అభివృద్ధికి శ్రీకారం!

వైసీపీ అరాచకాలకు ముగింపు

మే 13న జరిగిన ఎన్నికల్లో కూటమి గెలుపు ఖరారైంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరిగింది. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో కూటమి అభ్యర్థులు క్లీన్‌స్వీప్ చేశారు. వైసీపీ నేతల ఆగడాలకు ప్రజలు తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పారు. ఎన్నికలకు ముందు మే 7న ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడలో రోడ్ షో చేశారు. దానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. రికార్డు స్థాయి మెజారిటీతో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. జూన్ 13న గన్నవరం మండలం కేసరపల్లి వద్ద సీఎంగా చంద్రబాబు ఆయన మంత్రివర్గసభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కృష్ణా జిల్లా నుంచి కొల్లు రవీంద్రకు మంత్రి పదవి దక్కింది.

వెలుగు చూసిన అక్రమాలు

- ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలు చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూడటం ప్రారంభయ్యాయి. మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ తనయుడు అగ్రి గోల్డ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఉదంతంలో ఆగస్టు 13న అరెస్టు అయ్యారు. జూన్ 18న దీన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది.
- మరో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తన సతీమణి పేరుతో ఉన్న గోడౌన్ నుంచి సుమారు 378 టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించారు. ఈ ఉదంతాన్ని డిసెంబరు 10న ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ రెండు ఉదంతాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించాయి.
- ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసు పెనుదుమారాన్నే రేపింది. తప్పుడు కేసులో జెత్వానీని ఇరికించిన ఉదంతంలో పలువురు ఐపీఎస్‌లు సస్పెన్షన్‌కు గురయ్యారు. వైసీపీ హయాంలోని ప్రభుత్వ పెద్దలు కూడా ఈ కేసులో పాత్రధారులుగా ఉన్నారు.
- ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన కె.శాంతి వివాదం రాష్ట్రవ్యాప్తంగా పెనుదుమారం రేపింది. ఆమె అవినీతిపై ఈ ఏడాది జూన్, జూలైలో ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించడంతో ఆమెను సస్పెండ్ చేశారు. తర్వాత ఆమె భర్త మదన్ రంగప్రవేశం చేసి శాంతికి పుట్టిన బిడ్డ తనది కాదంటూ ఏకంగా వైసీపీ ఎంపీ విజయసాయిపై ఆరోపణలు చేశారు.





డ్రోన్ సమ్మిట్‌లో డ్రోన్‌ను ఎగురవేస్తున్న సీఎం చంద్రబాబు



గత ఏడాది సంచలనం రేకెత్తించిన కేసులో బాధితురాలు, సినీ నటి కాదంబరీ జత్వానీ



బుడమేరు పొంగడంతో నగరంలోని చొచ్చుకొచ్చిన వరద నీరు



పీడబ్ల్యుడీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం



డిల్లీరావు



రాజాబాబు

2024 - రౌండప్

బుడమేరు మిగిల్చిన విషాదం

ఆగస్టు 30, 31న విజయవాడ నగరాన్ని వరుణుడు ముంచెత్తాడు. 50 ఏళ్లలో ఎన్నడూ కురవనంత వర్షం కురిసింది. ఓ వైపు ప్రకాశం బ్యారేజీకి రికార్డు స్థాయిలో 10 లక్షల క్యూసెక్కులకుపైగా వరద నీరు వచ్చింది. మరోవైపు బుడమేరు కట్టలు తెంచుకుని నగరంపై పడటంతో నగరం జలదిగ్బంధం అయింది. సుమారు లక్షన్నర మంది వరద ప్రభావానికి గురయ్యారు. వేల కోట్ల రూపాయల ఆస్తినష్టం సంభవించింది. భారీ ఎత్తున పంట నష్టం ఏర్పడింది. ఇంత విపత్తులోనూ వైసీపీ తన కుట్రలను షరా మామూలుగా అమలు చేసింది. ప్రకాశం బ్యారేజీ గేట్లను డ్యామేజీ చేసేందుకు మూడు బోట్లను గొలుసులతో కట్టి ఆ పార్టీ నేతలు వరద నీటిలో వదిలేశారు. మరోవైపు సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్‌లోనే మకాం పెట్టి 10 రోజులపాటు వరద పనులను పర్యవేక్షించారు. విజయవాడ నగరాన్ని గాడినపెట్టిన అనంతరమే ఆయన అక్కడి నుంచి కదిలారు. ఈ వరదల బీభత్సానికి ప్రారంభమైన నాటి నుంచి ఒక్కరోజు కూడా మూతపడని చిట్టినగర్‌లోని విజయ డెయిరీ వరదల కారణంగా నెల రోజులపాటు మూతపడింది.

జంప్‌జిలానీలు..

ఎన్నికల ముందు పలువురు వైసీపీ నేతలు టీడీపీ పంచన చేరగా ఎన్నికల అనంతరం కొంత మంది కూటమి పంచన చేరారు. వైసీపీ నేతలు యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలశౌరి, మైలవరం ఎమ్మెల్యేగా చేసిన వసంత కృష్ణ ప్రసాద్, పెనమలూరు ఎమ్మెల్యేగా చేసిన కె. పార్థసారథి ఎన్నికలకు ముందు వైసీపీని వీడి టీడీపీ, జనసేనల్లో చేరారు. టీడీపీ నేత మండలి బుద్ధ ప్రసాద్ జనసేనలో చేరి ఆ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. టీడీపీకి చెందిన కేశినేని నాని, నల్లగట్ల స్వామిదాసు వైసీపీలో చేరారు. ఆ పార్టీ తరఫున విజయవాడ ఎంపీగా ఒకరు, తిరువూరు ఎమ్మెల్యేగా మరొకరు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. జగ్గయ్యపేట నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన సామినేని ఉదయభాను ఎన్నికల అనంతరం సెప్టెంబరు 19న వైసీపీకి గుడ్‌బై చెప్పి, జనసేనలో చేరారు. సెప్టెంబరు 12న జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర వైసీపీకి రాజీనామా చేశారు. మరునటి రోజే టీడీపీలో చేరారు. దీంతో జగ్గయ్యపేట మున్సిపాలిటీ టీడీపీ ఖాతాలో చేరింది.

కూటమి ప్రభుత్వం.. అభివృద్ధికి ఊతం

వైసీపీ హయాంలో కుంటుపడిన అభివృద్ధి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే గాడినపడింది. పెండింగ్‌లోని తూర్పు బైపాస్‌కు కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మహానాడు జంక్షన్ నుంచి నిడమనూరు వరకు అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు గ్రీన్‌సిగ్నల్ లభించింది. దీన్ని మెట్రో ఎలివేటెడ్ కమ్ ఫ్లై ఓవర్‌గా నిర్మించనున్నారు. విజయవాడలో లైట్ మెట్రో ఆశలు చిగురించాయి. పనులు చురుగ్గా సాగుతున్నాయి. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులు పట్టాలెక్కనున్నాయి. నాగాయలంక మండలంలోని గుల్లలమోదలో మిస్సైల్ టెస్టింగ్ రేంజి నిర్మాణానికి కేంద్రం అనుమతిచ్చింది. ఇది దేశంలోనే రెండో క్షిపణి పరీక్ష కేంద్రం. అమరావతి నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు కనెక్టివిటీ కల్పిస్తూ ఎర్రుపాలెం - నంబూరుకు రైల్వే లైన్‌కు కేంద్రం ఓకే చెప్పింది. దీంతో ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాలకు మహర్దశ కలగనుంది. లాజిస్టిక్ హబ్‌గా రూపుదిద్దుకోనుంది. అక్టోబరు 29న భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కపిల్ దేవ్ విజయవాడ వచ్చారు. అమరావతి, విజయవాడ ప్రాంతాల్లో గోల్ఫ్ కోర్సును ఏర్పాటు చేసేందుకు చంద్రబాబుతో చర్చలు జరిపారు. కేంద్ర బడ్జెట్‌లో అమరావతి పునర్నిర్మాణానికి ఊతమిస్తూ రూ.15వేల కోట్ల ఆర్థికసాయం ప్రకటించారు. మచిలీపట్నం వైద్యకళాశాలకు అక్టోబరు 21న పింగళి వెంకయ్య పేరు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 132ను జారీ చేసింది. సెప్టెంబరు 11న కృష్ణా నదికి నవహారతులు ట్రయల్ రన్ నిర్వహించారు. వైసీపీ హయాంలో అటకెక్కిన ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించింది.

కొత్త ప్రభుత్వం.. నయా అధికారులు

ఈ ఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో జిల్లా అధికారుల బదిలీలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. వీఎంసీ కమిషనర్‌గా పనిచేసిన స్వప్నిల్ దినకర్‌ను జూలై 3న బదిలీ చేశారు. ఆయన స్థానంలో ధ్యానచంద్ర కొత్త కమిషనర్‌గా వచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన డిల్లీరావును బదిలీ చేసి ఆయన స్థానంలో జూలై 28న సృజనను నియమించారు. అక్టోబరు 17న ఆమె డీవోపీటీ ఆదేశాలతో తెలంగాణకు వెళ్లిపోయారు. ఆమె స్థానంలో కొద్ది రోజులు జేసీ నిధి మీనా ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఉన్నారు. ఆ తర్వాత లక్ష్మీశ కలెక్టర్‌గా వచ్చారు. విజయవాడ సీపీగా జూలైలో పీహెచ్‌డీ రామకృష్ణ స్థానంలో ఎస్వీ రాజశేఖర్ బాబు వచ్చారు. కృష్ణా జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన రాజాబాబుపై ఏప్రిల్‌లో వేటు వేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలకుగాను ఆయనపై కేంద్ర ఎన్నికల సంఘం జోక్యంతో ఆయనపై వేటు పడింది. ఆయన స్థానంలో బాలాజీని కలెక్టర్‌గా నియమించారు.



పవన్‌కు వివరాలను చెబుతున్న మనోహరనాయుడు, గోళ్ల నారాయణరావు

డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన వీబీఎఫ్ఎస్ ప్రతినిధులు

విజయవాడ కల్చరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వచ్చే నెల 2 నుంచి జరగబోయే పుస్తక మహోత్సవం వివరాలను విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో వీబీఎఫ్ఎస్ ప్రతినిధులు మనోహరనాయుడు, గోళ్ల నారాయణరావు ఆయనను సోమవారం కలిశారు. పుస్తక ప్రదర్శనలు, సాహిత్య చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనల వంటి అంశాల గురించి డిప్యూటీ సీఎంకు తెలిపారు. ఈ బుక్ ఫెస్టివల్ సాహిత్య ప్రేమికులకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని, సాహిత్యాన్ని ప్రోత్సహించే దిశగా విశేషమైన రీతిలో కొనసాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరవాల్సిందిగా పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించారు. దీనికి ఆయన అంగీకరించారు.

చలసాని పేరుతో వైసీపీ ఫేక్ ఐడీ

- తప్పుడు ప్రచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు
- కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు

చిట్టినగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): టీడీపీ శాశ్వత సభ్యత్వం ఉన్న తనపై బురద చల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరిట ఫేక్ ఐడీ కార్డుని సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు సోమవారం కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొద్దిరోజులుగా సోషల్ మీడియా గ్రూపులలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరిట ఫేక్‌ఐడీ కార్డుని సృష్టించిన తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 1987 నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా ఉన్నానని, పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పలు పదవులు నిర్వహించానన్నారు. తనకు ఎలాంటి సంబంధం లేని వైసీపీలో సభ్యుడిగా తన ఫొటో, తన వ్యక్తిగత వివరాలతో ఒక ఫేక్ ఐడీ కార్డును సృష్టించి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం ఉన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. తన వ్యక్తిగత, సామాజిక ప్రతిష్ఠకు భంగం కలిగేలా ఫేక్ ఐడీ కార్డును వివిధ గ్రూపులకు ప్రచారం చేస్తూ కొంతమంది వ్యక్తులు దురుద్దేశపూర్వకంగా, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు చేసేవారిపై తగిన చర్యలు తీసుకుంటామని చలసాని హెచ్చరించారు.

చంద్రబాబు ఇంటిపై దాడిచేసిన వారందరికీ శిక్ష

వన్‌టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో సోమవారం ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ సీఐడీ విచారణకు హాజరయ్యారు. మంగళగిరిలోని సీఐడీ కార్యాలయంలో అధికారుల ముందు హాజరుకాగా, సీఐడీ అధికారులు ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఆరోజు జరిగిన సంఘటన దృశ్యాలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను రాకేష్ సీఐడీ అధికారులకు అందించారు. ఆ సంఘటనలో డూండీ రాకేష్ గాయపడ్డారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన ఏ ఒక్కరూ కూడా చట్టం నుంచి తప్పించుకోలేరని, అందరికీ శిక్ష పడుతుందని హెచ్చరించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల తుది జాబితా విడుదల

- 3 లక్షల 46 వేల 529 మందికి ఓటుహక్కు
- అత్యధికంగా గుంటూరులో... అత్యల్పంగా ఏలూరులో ఓటర్లు

ఓటర్ల వివరాలు ఇలా..

జిల్లా	పోలింగ్ బూత్‌లు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
ఏలూరు	20	9858	6218	1	16077
కృష్ణా	76	35378	27807	5	63190
ఎన్‌టీఆర్	101	45540	32685	13	78238
గుంటూరు	118	62277	45318	18	107613
బాపట్ల	28	15292	9150	5	24447
పల్నాడు	73	37831	19129	4	56964
మొత్తం	416	206176	140307	46	346529

గుంటూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి విడుదల చేశారు. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఫైనల్ లిస్టుని పబ్లిష్ చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆ జాబితాని అందజేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణ, ఎన్‌టీఆర్, ఏలూరు జిల్లాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ ఓటర్లు లిస్టులను ప్రచురించారు. ఈసీ నిబంధనల మేరకు ఈ నెల 9వరకు వచ్చిన క్లెయిమ్‌లన్నింటిని విచారించి అర్హత కలిగిన వారికి ఓటుహక్కు కల్పించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక మరో 3 నెలల్లో జరగనున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తాజా ఓటరు నమోదు ప్రక్రియని అక్టోబరు నెలలో ప్రారంభించింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ప్రతీ దరఖాస్తుని సచివాలయాల సిబ్బంది ద్వారా క్షేత్ర పరిశీలన చేయించి ఏఈఆర్‌వోల రిమార్కులతో ఈఆర్‌వోకు నివేదించారు. వాటిని ఈఆర్‌వో ఎస్ షేక్ ఖాజావలి ఆమోదించారు. తిరస్కరించిన వాటికి గల కారణాలను కూడా పరిశీలించి ఆమోదం తెలిపారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం 3 లక్షల 46 వేల 529 మందికి ఓటుహక్కు కల్పించారు. ఇందులో పురుషులు 2 లక్షల 6 వేల 176, స్త్రీలు లక్ష 40 వేల 307, ఇతరులు 46 మంది ఉన్నారు. ఇందుకోసం 416 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ఓటరు నమోదు ప్రక్రియ అనేది నామినేషన్ల దాఖలు వరకు జరుగుతుందని ఈఆర్‌వో ఖాజావలి తెలిపారు. అయితే ఇప్పటి నుంచి ఓటుహక్కు కల్పించే వారి పేర్లు ఆయా పోలింగ్ బూత్‌ల ఓటరు జాబితాల్లో సప్లిమెంట్‌లుగా చేరుస్తామన్నారు.

మన్మోహన్ దహన ప్రదేశంపై చింతా అభ్యంతరం



ధర్నాచౌక్, డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): అనాథలు, బిచ్చగాళ్లను దహనం చేసే ప్రదేశంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను దహనం చేయడం దురదృష్టకరమని, ఈ చర్య దేశానికి, దేశ ప్రజలకు అవమానమని దీనికి కేంద్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక వ్యవస్థను ఆకాశమంత ఎత్తుకు తీసుకువెళ్లిన ఆయనకు ఢిల్లీలో అర ఎకరం స్థలం కేటాయించకపోవడం దారుణమన్నారు. ప్రధానిగా ఆయన పదేళ్లు నిజాయితీగా ఈ దేశానికి సేవలందించారని కొనియాడారు. ఉపాధిహామీ చట్టం, మిడ్‌డే మీల్స్, ఓబీసీలకు 27 శాతం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కు సోనియా గాంధీ, మన్మోహన్‌కే దక్కుతుందన్నారు. అంబేడ్కర్ గురించి అమిత్‌షా అవమానకంగా మాట్లాడటాన్ని ఖండించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై దళితులు అసంతృప్తిగా ఉన్నారన్నారు. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు 5 సెంట్ల చొప్పున ఇంటి స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చింతా మోహన్ డిమాండ్ చేశారు.



సమావేశంలో పాల్గొన్న సంఘం ప్రతినిధులు

స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలి

ధర్నాచౌక్, డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ (ఏపీజీఎన్ఏ) రాష్ట్రకార్యవర్గ సమావేశం గాంధీనగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగింది. పీహెచ్‌సీలో సిబ్బంది కొరత, ఊరికి దూరంగా ఉన్న పీహెచ్‌సీల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు, హెడ్ క్వార్టర్స్‌లో 24 గంటల పని చేసేలా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. 2011 నుంచి ఇప్పటి వరకు ఒక్క పర్మినెంట్ పోస్టింగ్ అనేది స్టాఫ్ నర్సులకు జరగలేదని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా శాంతకుమారి, జాయింట్ సెక్రటరీలుగా వరలక్ష్మీ, జ్యోతి, పద్మజాను ఎన్నుకున్నారు. అధ్యక్షప్రధానకార్యదర్శులు రాధ, ఎస్.కోటమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాన్సన్, వైస్ ప్రెసిడెంట్ మంగేష్ వివిధ జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు ఎస్‌బీఐ కిట్లు



సామగ్రిని అందజేస్తున్న లక్ష్మీరెడ్డి

ధర్నాచౌక్, డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు ఎస్‌బీఐ సీఎస్ఆర్ యాక్టివిటీస్ ఆఫ్ గ్రేడింగ్, అంగన్వాడీ కేంద్ర అమరావతి సర్కిల్, మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రకాల సామగ్రిని ఉచితంగా సోమవారం అందజేశారు. పిల్లలకు అవసరమైన వంట సామగ్రి, ఎల్‌సీడీ టీవీ కిడ్స్ చిల్డ్రన్స్ ప్లేయింగ్ కిడ్స్, వాటర్ ఫిల్టర్, పలు ఆట వస్తువులను ఎస్‌బీఐ సీఎస్ఆర్ యాక్టివిటీస్ ఆఫ్ గ్రేడింగ్ ఛైర్మన్ లక్ష్మీరెడ్డి చేతుల మీదు గా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఈకార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. ఐసీడీఎస్ విజయవాడ అర్బన్ ప్రాజెక్టు సూపర్‌వైజర్లు వి.విజయ, వి.నాగమణి, అంగన్వాడీ కేంద్ర సిబ్బంది, గిరిపురం అంగన్వాడీ కార్యకర్తలు సునీత, కళావతి, పద్మ, సుజాత పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ వరప్రసాద్ మృతి

విజయవాడ కల్చరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విజయవాడకు చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ జీవీఎన్ఆర్ఎస్ వరప్రసాద్ ఆకస్మికంగా మరణించారు. అనారోగ్యంతో ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించారు. ఆయన అంత్యక్రియలను సోమవారం నున్నలో నిర్వహించారు. ఆయన స్థాపించిన వేద గంగోత్రి ఫౌండేషన్ ద్వారా సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించేవారు. రెండు, మూడుసార్లు రాష్ట్రస్థాయి నాటక పోటీలను నిర్వహించారు. ఈ సంస్థ ద్వారా అన్నదానాలు చేపట్టారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేఏ పాల్‌కు వ్యక్తిగత న్యాయవాదిగా వ్యవహరించారు. మా, మూవీ డైరెక్టర్ల అసోసియేషన్‌కు న్యాయసలహాదారుడిగా ఉన్నారు. సుమారుగా 40 చిత్రాల్లో నటించారు. ఆయన అంత్యక్రియలకు సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్, రాజేంద్రకుమార్, దర్శకుడు రాజా వన్నెంరెడ్డి, గౌతంరాజు హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.మహేశ్వరరావు, ఐఏఎస్ అధికారి గంధం చంద్రుడు, ప్రభుత్వ న్యాయవాది సాయికృష్ణ, బాల భాస్కర్ ఆయన పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. సావిత్రి కళాపీఠం ఆధ్వర్యంలో వరప్రసాద్ సంతాప సభను కౌతా పూర్ణానందసత్రంలో నిర్వహించారు. పరుచూరి విజయలక్ష్మి, డేవిడ్‌రాజు, జయప్రభు, జోషి, జయంతి చక్రవర్తి, చింతకాయల చిట్టిబాబు, దామోదర్ గణపతి, ప్రబల శ్రీనివాస్ పాల్గొన్నారు.